



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
నవంబరు 1, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఫోటో ఫోజుల కోసమే దళితవాడలో భోజనాలా?

**భోజనాలు వండింది ఒకచోటయితే ... నేతలు భుజించింది మాత్రం దళితవాడల్లోనా?**

**దళితుల ఓట్ల కోసం టీఆరెస్ నీచ రాజకీయపు ఎత్తుగడలా ?**

**దళితులంటే టిఆర్ఎస్ నేతలకంత చిన్నచూపా??దళితుల ఇళ్లల్లో వండిన భోజనం ఎమ్మెల్యే మర్రి,**

**ఇతర ప్రజా ప్రతినిధులు భుజించలేరా?? అందుకే వేరొకచోట వండించి, దళిత వాడల్లో భుజించినట్లు నటనలా?**



( వార్త మిర్రర్ ప్రతినిధి )

దళితులు అంటే అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది నేతలకు చిన్న చూపా?, ఎన్నికల్లో విజయం సాధించడానికి మాత్రం దళితుల ఓట్లు కావాలా??, అందుకే దళితులను మచ్చిగా చేసుకునేందుకు దళితవాడలో భోజనాలను చేస్తున్నారా??? అంటే అవుననే ఆ పార్టీ వర్గాల నుంచే సమాధానం వినిపిస్తోంది. దళితవాడల్లో టిఆర్ఎస్ పార్టీ నేతలు చేసిన భోజనాలు , ఇతర ప్రాంతాలలో వండివార్చి, దళితవాడలకు చేర్చినట్లు తెలుస్తోంది. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దళితుల ను ఆకట్టుకోవడానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, స్థానిక ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, సర్పంచ్ శ్రీహరి దళిత వాడలో దళితులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అయితే, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, శ్రీహరిలు వేరొక చోట వండి వార్చిన వంటకాలను , దళిత వాడకు తరలించగా, ఆ భోజనాన్ని మాత్రమే భుజించినట్లు తెలుస్తోంది. దళిత వాడలో వండిన వంటకాలను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి భుజించడానికి సూతారం ఇష్టపడలేదని సమాచారం. మరొకచోట రుచికరమైన వంటకాలను వండి వార్చిన తర్వాత, వాటిని దళితవాడకు చేర్చగా ఫోటో ఫోజు కోసమే ఒక దళితుడి పూరి గుడిసె లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి భుజించినట్లు నాలుగు మెతుకులు నోట్లో పెట్టుకున్నట్టు చేశారంటున్నారు. పైగా తమకు దళితుల పై ఎంతో ప్రేమ ఉన్నట్టుగా దళిత వాడ లో ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు దళితులతో కలిసి భోజనం చేస్తున్నట్టు గా ఫోటోలకు పోజులు ఇవ్వడం దళితుల ఓట్లు కోళ్లగొట్టడానికే నన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దళితులు ఎవరు ఈ తరహా టిఆర్ ఎస్ నేతల ఎత్తుగడ లకు మోసపోరన్నారు. దళితుల ను ఇంకా చిన్న చూపు చూస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి బుద్ధి చెప్పేందుకు ఆ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని పలువురు దళిత నాయకులు హెచ్చరిస్తున్నారు.

**ఫొటో పోజుల కోసమేనా?**

దళితవాడలో భోజనం కేవలం ఫోటో పోజుల కోసమే, పసందైన మటన్, చికెన్ సాంబార్, పప్పు, వేపుడు కర్రీ తో కూడిన భోజనం ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులకి ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ నాయకత్వం సాధారణ భోజనాన్ని దళితులకు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . దళితవాడలో దొరలు చేసిన భోజనం ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేస్తున్నారు. టిఆర్ఎస్ నాయకులు దళితుల మన్నలను పొందాలని, దళిత ఓట్లు సంపాదించాలని దళితవాడలో భోజనం అనే కార్యక్రమం నిర్వహించి ఫైవ్ స్టార్ హెూటల్ భోజనాన్ని తలపించే భోజనం చేస్తూ, దళితులకు మాత్రం సాధారణ భోజనమే వడ్డించడం చూస్తే వారి ద్వంద నీతి అర్థమవుతుందని పలువురు మండిపడుతున్నారు .

# "సంస్తాన్ " బీజేపీ లో జరుగుతున్నదేమిటి?



సీనియర్లను విస్మరించి...

కొత్తగా వచ్చిన నేతకు బాధ్యతలా??

ఆగ్రహంతో రగిలిపోతున్న పార్టీ సీనియర్లు

కొత్త వారితో కలిసి పోలేని పాత నేతలు

ఇదే బిజెపి అభ్యర్థి కొంపముంచ నుందా?

యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం బిజెపిలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. పైన పటారం... లోన లోటారం అన్న చందంగా సంస్థాన్ నారాయణపురం బిజెపి పరిస్థితి తయారయిందని అంటున్నారు. ఇటీవల బీజేపీలో చేరిన ఒక నాయకుడికి పార్టీ పెత్తనం అప్పగించడం పట్ల సీనియర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్న కారణంగా, ఆ నాయకుడికి పెత్తనాన్ని కట్టబెట్టడాన్ని సీనియర్లు ఏమాత్రం జీర్ణించుకోలేక పోతున్నారు. ఇన్నాళ్లు పార్టీ జెండాలను మోసిన తమను కాదని, ఇటీవల చేరిన ఆ నాయకుడికి కీలక బాధ్యతలు అప్పగించడం ఏమిటనీ ప్రశ్నిస్తున్నారు. ఇక సదరు నాయకుడేమో అన్నీ తన జేబులో నుంచే ఖర్చు చేస్తున్నట్లుగా బిల్డప్ ఇస్తూ, పార్టీ కార్యకర్తలను విస్మరిస్తున్నారని మండిపడుతున్నారు. దీనితో పార్టీలోని సీనియర్లు, కొత్తగా చేరిన వారి మధ్య అంతరం ఏర్పడుతుందని, ఇది పార్టీ అభ్యర్థి కొంపముంచే ప్రమాదం లేకపోలేదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా పార్టీ నాయకత్వం పార్టీలో కొత్తగా చేరిన సదరు నాయకుడిని కంట్రోల్ చేసి, సీనియర్లకు బాధ్యతలు అప్పగిస్తే మంచిదని సూచిస్తున్నారు. లేకపోతే సంస్థాన్ నారాయణపురంలో బిజెపికి ఎదురుగాలి తప్పదని హెచ్చరిస్తున్నారు. చూడాలి మరి... పార్టీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో?!.

# వంతెన మృతులు 141

బ్రిడ్జికి 125 మందిని మాత్రమే మోసే సామర్థ్యం

500 మంది చేరి ఊపేయడంతోనే ప్రమాదం

ఘటనపై ప్రధాని మోదీ అత్యున్నత సమావేశం



న్యూఢిల్లీ, అక్టోబరు 31: గుజరాత్‌లో తీగల వంతెన కూలిన ఘటనలో మృతుల సంఖ్య 134కు చేరిందని అధికారులు చెబుతున్నారు. అయితే.. మృతుల సంఖ్య 141కి చేరినట్లు క్షేత్రస్థాయిలో సమాచారం సేకరిస్తున్న పలు వార్తాసంస్థలు పేర్కొంటున్నాయి. ఈ సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉందని.. మరో వంద మంది మృతదేహాలు నది అడుగుభాగంలో ఉన్న బురదలో కూరుకుపోయి ఉంటాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో ప్రాణా లు కోల్పోయినవారిలో రెండేళ్ల చిన్నారి సహా 47 మంది పిల్లలు ఉన్నారని అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం వంతెన కూలిన వెంటనే.. గల్లంతైనవారి కోసం రాష్ట్ర, జాతీయ విపత్తు సహాయక బృందాలు గాలింపు ప్రారంభించినప్పటికీ.. చీకటి వల్ల కష్టంగా మారింది. దీంతో సోమవారం ఉదయాన్నే గాలింపును కొనసాగించారు. కాగా.. ఈ బ్రిడ్జి ప్రమాదానికి సంబంధించి సీసీటీవీ ఫుటేజీ విడుదలైంది. బ్రిడ్జిపై ఉన్న కొంత మంది వ్యక్తులు సెల్ఫీలు తీసుకుంటుండగా.. మధ్యభాగంలో ఉన్నవారు ఆ వంతెనను అటూఇటూ ఊపేందుకు ప్రయత్నించడంతో అప్పటికే బరువును తట్టుకోలేకపోయిన బ్రిడ్జి కుప్పకూలిపోయిన దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. 125 మందిని మాత్రమే మోయగలిగే సామర్థ్యం ఉన్న ఆ వంతెనపైకి 500 మంది చేరడమే కాక.. దాన్ని ఊపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని సమాచారం. మరోవైపు.. నిర్లక్ష్యంతో ఈ ప్రమాదానికి కారకులుగా భావిస్తూ 9 మం దిని పోలీసులు అరెస్టు చేశారు. మరమ్మతులు చేపట్టిన సంస్థలపై ఐపీసీ సెక్షన్ 304, 308 కింద కేసులు నమోదు చేశారు. సాంకేతిక, నిర్మాణ లోపాలు, నిర్వహణ సమస్యలే ప్రమాదానికి కారణమని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. నిర్వాహకులు మరమ్మతులు సరిగ్గా చేయలేదని నాణ్యత పరీక్షలు కూడా చేపట్టలేదని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పోలీసులు అరెస్టు చేసినవారిలో ఒరేవా కంపెనీ మేనేజర్లు ఇద్దరు, మరో ఇద్దరు టికెట్ విక్రేతలు, ఇద్దరు మరమ్మతు కాంట్రాక్టర్లు, ముగ్గురు సెక్యూరిటీ గార్డులు ఉన్నారు. నిందితుల్లో కంపెనీ పెద్దలెవరూ లేకపోవడం గమనార్హం.

# దళిత బందుకు ఒక్కరూ అర్హులు లేరా?

**వెయ్యికి పైగా కుటుంబాలు**

**ఉంటే... ఏ ఒక్కరికి దళిత బంధు ఇవ్వరా??**

**అధికార టిఆర్ఎస్‌కు మేమెందుకు ఓట్లు వేయాలి**

**టిఆర్ఎస్ నేతలను ప్రశ్నిస్తున్న సంస్తాన్ దళితులు**

యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని సంస్తాన్ నారాయణపురంలో ఏ ఒక్కరికి ఇవ్వకపోవడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దాదాపు 1000 కి పైగా దళిత కుటుంబాలు ఉంటాయని, అందులో దళిత బంధుకు ఏ ఒక్క కుటుంబం కూడా అర్హులు కారా?అంటూ ప్రశ్నిస్తున్నారు. నారాయణపురం మండల పరిధిలోని ఇతర గ్రామాలకు చెందిన దళితులకు, దళిత బంధు పథకం కింద పది లక్షల రూపాయలను అందజేసిన అధికార టీఆర్ఎస్ , తమను మాత్రం విస్మరించడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నేతలకు ఉప ఎన్నికలు తమ ఓట్లు అక్కర లేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. దళిత బందుకు అర్హులం కానీ తాము టిఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేస్తామంటూ నినదీస్తున్నాను.





దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి,
అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల
పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక
బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ
919949222450



## బదిలీపై వెళ్తున్న కమిషనర్ కు సన్మానం

### మెట్‌పల్లీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 31 : బదిలీపై హుజురాబాద్ మున్సిపల్ కు వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ గా సమ్మయ్య పారిశుద్ధ్య పనులలో పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చి మంచి పరిపాలనను అందించారని కొనియాడారు.



## రైస్ మిల్లు డ్రైవర్స్ నూతన వేతన ఒప్పందపై చర్చలు

హుజూర్ నగర్ అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి : ఐ ఎన్ టి యు సి అధ్వర్యంలో రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య ప్రధానకార్యదర్శి మేకపోతుల వీరబాబు అధ్యక్షతన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హుజూర్ నగర్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మి నరసింహరావు. ప్రధాన కార్యాదర్శి శింగిరికోండ శ్రీనివాస్ కి మొదటి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్యగౌడ్. మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము. తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

హుజూర్ నగర్ అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్‌నగర్‌లో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం భారత దేశతొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి చైర్ పర్సన్ అర్చన , వైస్ చైర్మన్ నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొంగరి మంగమ్మ వీరారెడ్డి గాయత్రి భాస్కర్ రామ్ గోపి అమరవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు



## పదివేల రూపాయల విలువగల చేసి బోర్డును అందించిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్లు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో 10. వేలు రూపాయల విలువగల చేస్ బోర్డ్స్ ను చెస్ మాస్టర్ మీసాల రమేష్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి టిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్. మిఠాయిపల్లి రమేష్. బాలు. శ్రీను. తదితరులు పాల్గొనడం జరిగింది



## ఇందిరా గాంధీకి ఘన నివాళులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ భారత దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకువచ్చి, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికులు ఉక్కు మహిళ,మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి, ఐఎన్టియ సి ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సదానందం, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు మద్దికుంట నవీన్ రెడ్డి, మైనారిటీ నాయకులు చాంద్ పాషా, 126 డివిజన్ మెంబెర్షిప్ ఇంచార్జ్ గడ్డమీది భరత్ గౌడ్, 128 డివిజన్ మెంబెర్షిప్ ఇంచార్జ్ రెహమాన్,129 డివిజన్ మెంబెర్షిప్ ఇంచార్జ్ నీలి రహ్మాతుల్లా,%నూ×జజ% హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాధా కృష్ణ,131 డివిజన్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ,ఆదిరెడ్డి నిశాంత్ రెడ్డి,అర్కల విజయ్ గౌడ్,జక్కుల మల్లేష్,కుమార్ యాదవ్, మిద్దెల సీతారం రెడ్డి, శ్రీకాంత్,సిరిగల్ల బాబు, కొత్తపేట శ్రీనివాస్, పోషి మహేష్,చింతకింది సురేష్,రేవంత్ యువసేన అధ్యక్షుడు గూడ ప్రవీణ్ గౌడ్,దినేష్,పాల్, ఎన్ఎస్ యుఐ నాయకులు రాజశేకర్,బండి సాయి,యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల చిరంజీవి, దోర అరుణ్,కమ్మెట మహేష్ పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గం నుండి 10వేల మందితో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు తరలివెళ్లాలి : ఆలేరు కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి క్షేత్రం నుండి టీపీసీసీ మేంబర్-ఆలేరు నియొజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో భావి ప్రధాని రాహుల్ గాంధీ గారు చేపడుతున్న పాదయాత్ర హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు చేరుకుంటుంది కావున ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలతో పెద్ద ఎత్తున్న తరలివెళ్తున్నామని తెలిపారు.దేశ ఐక్యత కోసం చేస్తున్న ఈ జోడో పాదయాత్ర లో అడుగు లో అడుగు వేయటం కోసం రాహుల్ గాంధీ గారికి మద్దతు తెలియజేయడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో వెళ్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ఎనిమిది మండలాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైనికులు అందరూ ఉదయం 10గంటలకు యాదగిరిగుట్ట కు రావాలని బీర్ల అయిలయ్య పిలుపునిచ్చి పోస్టర్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో యాదగిరిగుట్ట మండల ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు భరత్ గౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ యాకూబ్,గుండు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 31 : పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు జువ్వాడి కృష్ణారావు ఆదేశాలతో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కుటుంబం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు మాజీ ప్రధాని,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మరియు స్వాతంత్ర్య సమర యోధుడు,మాజీ తొలి ఉపప్రధాని, కేంద్ర హెూం మంత్రి, కాంగ్రెస్ ధృవతార సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి నివాళి అర్పించడం జరిగింది... ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ బ్రిటీషు పాలన నుంచి విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారని, 1947 నుండి 1964 వరకు నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో, ఇందిరా గాంధీ. ప్రధాని నెహ్రూ.కి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసిందని,1959 లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, 1964 లో రాజ్యసభ ఎంపీగా, లాల్ బహుదూర్ శాస్త్రి మంత్రి వర్గంలో సమాచార మరియు ప్రసార శాఖ మంత్రిగా,మరియు ప్రధాని గా భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రిగా. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు మరియు 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసి దేశం కోసం ఎన్నో విప్లవాత్మక అభివృద్ధి పనులు చేసిందని, ప్రైవేట్ బ్యాంకుల జాతీయకరణ,రాజభరణల రద్దు, పాకిస్థాన్ తో యుద్ధం చేసి గెలిచి బంగ్లాదేశ్ దేశం ఏర్పాటుకు పునాదులు వేస్తు గరిబి హటావో అనే నినాదం ఇచ్చి పేదల అభ్యున్నతి కోసం పోరాడిన ధీర వనితని, మన దేశాన్ని ఎన్నో రంగాలలో దేశ అభివృద్ధి కోసం కృషి చేసినా ఘనత ఇందిరా గాంధీ. సొంతం అని,ఆపరేషన్ బ్లూ స్టార్‌లో గోల్డెన్ టెంపుల్‌లో సైనిక చర్యకు ఇందిరా గాంధీ ఆదేశించిన తర్వాత , ఆమె స్వంత అంగరక్షకులు మరియు సిక్కు వేర్పాటు వాదులు 31 అక్టోబర్ 1984న ఆమెను హత్య చేయడంతో ఒక గొప్ప నాయకురాలిని దేశం కోల్పోయిందని, అదే విధంగా స్వాతంత్ర్య సమర యోధులు, భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సీనియర్ నాయకుడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర



పోషించారని, జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి హెూం మంత్రిగా,తొలి ప్రధాని ఉప ప్రధాని గా గొప్ప సేవలు అందించారని అతను భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సాంప్రదాయిక సభ్యులలో ఒకడని, అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ. ఆదేశాలతో భారత యూనియన్ లో 500 లకు పైగా రాజ సంస్థానాలను విలీనం చేసిన ఘనుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పటేల్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముహమ్మద్ నబీ,మాజీ ఎంపిటిసి బర్కం నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు, వార్డ్ మెంబర్లు ద్యాగ గంగాధర్, ఎనుగందుల రమేష్, బూత్ ఎన్రోలర్ వెంకట్ నారయణ, కటుకం రాజేష్, రసత్ పాషా, బర్కం పెద్ద నారాయణ, బర్కం పెద్ద నర్సయ్య, పడాల రాజం, నానెం పెద్ద రాజం,పడాల లింగం, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ లు పాల్గొన్నారు..

## మార్టిన్ లూథర్ ప్రొటెస్టంట్ బైబిల్ సంస్కర్త సేవలు మరువలేనివి

### బిషప్ డా దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

హుజూర్ నగర్ అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి : సోమవారం రోజు సూర్యాపేట పట్టణకేంద్రం లోని శాంతినగర్, బేతెస్థ మినిస్ట్రీస్ తన నివాసం వద్ద బిషప్ డా దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రొటెస్టంట్ బైబిల్ సంస్కర్త సేవలు మరువలేనిది అనీ,మార్టిన్ లూథర్ (1483 నవంబరు 10 - 1546 ఫిబ్రవరి 18) జెర్మనీకి చెందిన ఒక సన్యాసి,మత ధార్మిక వేత్త, విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్, ప్రొటెస్టెంటిజంల కు చెందిన ఒక ఫాదర్, చర్చి సంస్కర్త, ఇతడి ఆలోచనలు ప్రొటెస్టంటు (బైబిల్) సంస్కరణలకు దారితీసి, పశ్చిమ నాగరికతను మార్చివేసాయి.లూథర్ యొక్క ధర్మ శాస్త్రము పోప్ యొక్క ఆధిక్యతను ప్రశ్నించింది, లూథర్ ప్రకారం క్రైస్తవ ధర్మశాస్త్రము బైబిల్ ఆధారంగా మాత్రం పొందగలమని, చర్చీలు, పోపు ద్వారా కాదని ప్రకటించాడు.క్రీస్తుద్వారా బాప్తిజం పొందినవారు మాత్రమే విశ్వవ్యాపిత విశ్వాసులు అని చాటాడు.లూథర్ ప్రకారం, మోక్షము అనునది దైవ ప్రసాదము, దీనిని సత్యవంత 'పశ్చాత్తాపం', యేసు పట్ల విశ్వాసము ఉంచేవారే పొందగలరు. యేసును చేరే మార్గము చర్చిద్వారా మాత్రం కాదు అని చాటిచెప్పాడు.మార్టిన్ లూథర్ అక్టోబర్ 31వ తేది క్రైస్తవ మతంలో ప్రొటెస్టుల సంఘాలకు చాలా ప్రాముఖ్యమైన రోజు 1517లో ఈ దిననా మార్టిన్ లూథర్ తన 95 సిధాంథాలను బహిరంగ చర్చలకోసం అనీ విటెన్ భర్గ్ దేవాలయ తలుపులమీద మేకులతో కొట్టాడు. ఈ సంఘటన క్రైస్తవు లోకంపైనే కాకుండా యావత్ ప్రపంచంపై తన ప్రభావన్నీ చూపింది. ఈ బైబిల్ గ్రంథం ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేసి విశ్వాసంలోని నడిపించిందని అన్నారు



## అక్రమ కట్టడాలను కూల్చాల్సిందే, లేకపోతే పేదలకు పంచండి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్: కుత్బుల్లాపూర్ మండలం గాజులరామరం సర్వే నంబర్ 342,329,326,307 లో ప్రభుత్వ భూమిని కబ్జాదారులు కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు చూస్తూ ఉండటం ఏంటని వెంటనే కూల్చేసి ప్రజలకు ఉచితంగా పంచాలని నేడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి వినతిపత్రం అందచేసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 27 న భూమిని కాపాడండి అంటే కాపాడకుండా ఇంకొద్ది భూమిని కబ్జాదారుల పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. భూముల కబ్జాలను అరికడ్తరా లేక పేద ప్రజలకు పంచుతారా అని అధికారులను ప్రశ్నించారు. మీరు పంచకపోతే మేము ప్రజలను సమీకరించి భూమిని కాపాడుకోని పంచుతామని అన్నారు. ఈ కబ్జాలు చూస్తుంటే రెవిన్యూ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై భూమిని అన్యాక్రాంతం చేస్తున్నట్టు కనిపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు పంచమంటే పంచకుండా కబ్జాదారులకు ప్రోత్సహిస్తున్నట్టు అక్కడి నిర్మాణాలు చూస్తే కనిపిస్తుందని అన్నారు . అధికారులకు చిత్తశుద్ధి ఉంటే కబ్జాలను అరికట్టలేకపోతే ఉద్యోగం మనివేయ్యాలని జీతం తీసుకుంటునందుకు కనీస ఉద్యోగ ధర్మం నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా




సహాయ కార్యదర్శి ఉమా మహేష్ నాయకత్వం వహించగా జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీ,కృష్ణ మూర్తి,స్వామి,హరనాథ్,శంకర్రావు, వెంకట్ రెడ్డి, కిషన్,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా నాయకులు నర్సయ్య, శ్రీనివాస్, రాములు,మండల సహాయ కార్యదర్శులు రాము, దుర్గయ్య,కృష్ణ, సదానంద, సహదేవ్ రెడ్డి,యాకుబ్, ఇమామ్, సంతోష్,మహిళా సమాఖ్య నాయకురాలు హైమవతి, సత్యవతిల తో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్ 3016 నుండి 6016కు పెంచాలి: గడ్డం ఖాసిం

భువనగిరి అక్టోబర్ 31 వార్త మిర్రర్ వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులులి... రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు నెలసరి పింఛన్ రూ! 6016కు పెంచి సకాలంలో అందించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం ఖాసిం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగులు సంఘం భవనంలో జరిగిన జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఎన్నికల సందర్భంగా ఓట్లు వేయకుంటే, పింఛన్లు రద్దు అవుతాయని చెప్పడంతో వికలాంగుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితంగా పింఛన్లు పొందుతున్న విషయం మరువకూడదని ఆయన అన్నారు. అలాగే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ కు స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగుల పై దాడులు, మహిళా వికలాంగుల పై అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వికారాబాద్, మహబూబ్ నగర్, మరియు రంగారెడ్డి జిల్లాల్లో వికలాంగుల పై జరిగిన దాడులను ఖండించి, దాడులకు పాల్పడిన వారిపై వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం -2016 ప్రకారం కేసులు నమోదు చేయించామని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 లక్షల జనాభా కలిగిన వికలాంగుల సంక్షేమం కొరకు "వికలాంగుల బంధు" ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం ఇండ్లలో వికలాంగుల వాటా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు సభలు, సమావేశాలు నిర్వహించుకొనుటకు, హైదరాబాద్ లో "వికలాంగుల భవన్" ను నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2023 జరిగే ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ వికలాంగుల పింఛన్



రూ! 6116 ఇస్తామని తమతమ ఎన్నికల మెనిపేస్టో లో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 26 న జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి వార్షికోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వందలాది మంది వికలాంగులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎర్ర వీరయ్య అధ్యక్షత వహించగా,ఎం ఆర్ పి ఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ, సామాజిక ఉద్యమ వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిళ్ళపురం అయిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే షబ్బీర్, బర్రె శంకర్,అనంతుల ఎల్లారెడ్డి మహిళా నాయకురాలు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సింగం కరుణాకర్, గొలనోంండ లాలయ్య, ధనుంజయ, జిల్లా లోని వివిధ మండలాల బాధ్యులు, వికలాంగులు పాల్గొన్నారు.




## సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2K యూనిటీ రన్

భువనగిరి అక్టోబర్ 31, వార్త మిర్రర్ : ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాయగిరి గ్రామంలోని యూనిటీ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రాష్ట్రీయ ఏక్తా దివస్ ను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం సందర్భంగా 2k యూనిటీ రన్ నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ శ్రీ ప్రభాకర్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, యూనిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి రాజీవ్ వాలంటీర్స్ అందరి చేత ఐక్యత ప్రతిజ్ఞను చేయించినారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇస్మాయిల్, పృథ్వి, మహేష్, అమర్నాథ్, ప్రియాంక, చైతన్య, సలేహా, శిరీష, సునీత, రవి, కృష్ణ, బాలకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య ను పరామర్శించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామంలో ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య ను రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ అవేర్ సంజీవిని హాస్పిటల్ కీ వెళ్లి పరామర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్లతో ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాగిళ్ళ సర్పంచ్ రమేష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుమ్మకొండ రాజు, సతీష్, సుమన్ నాయక్, అంజి నాయక్, నాగిరెడ్డి, సన్నీ తదితరులు ఉన్నారు

## ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం మాడుగుల మండలం నర్శంపల్లి గ్రామ పంచాయితి చౌటకుంట తండాలో ఈరోజు నేనెవత్ రవి ఆకస్మిక మరణం పొందారు ఈ మరణ వార్త శ్రీ హనుమాన్ రాథోడ్ సర్పంచ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్న జడ్పిటిసి తలకోండపల్లి తమ ట్రస్ట్ ద్వార స్వర్గీయ సాలి బాయి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు వారి కుటుంబానికి 3500 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ రాథోడ్ సర్పంచ్ శ్రీ నేనావత్ దేస్య నాయక్ వార్డు సభ్యులు శ్రీ దసురు నాయక్ పాల్గొన్నారు




## లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని కళాశాల గేటు ముందు ధర్నా

మిర్యాలగూడ వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారము స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9 లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్న ప్రభుత్వం పట్టి పట్టనట్టు వివరిస్తుందన్నారు. సైన్స్ గ్రూపులో బోటనీ సబ్జెక్టు ఫ్యాకల్టీని తొలగించడం ద్వారా విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు కావున తక్షణమే ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహించకుండా తొలగించిన బోటనీ లెక్చరర్ని మరల విధుల్లోకి తీసుకోవాలని అదేవిధంగా కాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ముడవత్ జగన్ నాయక్ వాదూద్ ఆకాష్ సమధ్ ఉపేందర్ స్వామి ముని వంశీ తరుణ్ వీరన్న కల్యాణి కవిత సోను అరుణ కుమారి పార్వతి తదితరులు పాల్గొన్నారు

## జోడో యాత్రలో రాహుల్ గాంధీతో అబ్దుల్ అలీమ్ కల్వకుర్తి అసెంబ్లీ సెక్రటరీ




అమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి జోడో యాత్రలో రాహుల్ గాంధీతో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ సెక్రటరీ జోడో జోడో భారత్ జోడో ద్వేషం తాత్కాలికం ప్రేమ శాశ్వతం ఒక్క విద్వేష ప్రసంగం లేకుండా ఒక రక్తపు బొట్టు చిందకుండా ఈ దేశాన్ని, ఈ దేశ ప్రజల హృదయాలను రాహుల్ గాంధీ జీ గెలుస్తారు ఏ పదవి ఆశించని నాయకుడు ప్రజా సంక్షేమ పాలనే దేయంగా రాహుల్ గాంధీ ని భారత్ జోడో యాత్ర ఒక చరిత్ర తిరగరస్తుంది. జయహొా భారత్ జోడో జయహొా రాహుల్ గాంధీజి అబ్దుల్ ఆలీం కల్వకుర్తి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ

# స్వర్గీయ ఇందిరాగాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మరియు సాగర్ రోడ్లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ భారతదేశానికి ఎనాలేని సేవలు చేసిన వీర వనిత అని భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానిగా నాలుగు పర్యాయాలు ప్రధానిగా ప్రజాసేవలో నిమగ్నమై బ్యాంకుల జాతీయకరణ లాంటి ఎన్నో చారిత్రిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో దేశిడీ శేఖర్ రెడ్డి , గంధం రామకృష్ణ, జానీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మర బోయిన అర్జున్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బెజ్జం సాయి, బీసీ సంఘ నాయకులు పోలాగాని వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు కోడి రెక్క ఇంద్ర కుమార్ ,సలీం ,మస్తాన్, అబ్దుల్లా ,యూసుఫ్ ,పర్వేజ్, ఖాన్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు ఉపఎన్నిక రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నిక




చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో సమావేశంలో సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తు, రాజకీయ భవిష్యత్తు కు సంబంధించిన ఎన్నిక అని అన్నారు. బిజెపి వాళ్లు రాజకీయ స్వప్రయోజనం కోసం అనైతిక, అక్రమ పద్ధతులు ద్వారా తీసుకొచ్చిన ఎన్నికని అన్నారు. బిజెపి వాళ్లు కాంగ్రెస్ సభ్యుడైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తన వ్యాపార సంస్థ అయినటువంటి సుశి ఇన్ఫ్రాకు 18 వేల కోట్ల కాంట్రాక్టు లబ్ధి చేకూర్చి రాజగోపాల్ రెడ్డి చేత రాజీనామా చేయించి ఈ ఉపఎన్నిక తీసుకొచ్చారు అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు తాను రాజీనామా చేశానని రాజగోపాల్ రెడ్డి పదేపదే అంటున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించాలని తన పదవిని రాజ్యాంగబద్ధంగా అసెంబ్లీలో మాట్లాడాలని ,ప్రజల్ని సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అభివృద్ధి జరిగేటప్పుడు చూడాలి కాని రాజీనామా చేసి తన పిరికి తనాన్ని బయటపెట్టి నా డు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన తల్లి లాంటిది అని పలుసార్లు చెప్పిన రాజగోపాల్ రెడ్డి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై కేసులు పెట్టే బిజెపి పార్టీలో చేరి కాంగ్రెస్కు ద్రోహం చేసిండు అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నిరుద్యోగులకు రైతులకు అన్యాయం చేస్తున్నదని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగాయి అని, మతవిద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించారని , రాజగోపాల్ అని చెప్పే దానిలో చిత్తశుద్ధి లేదు అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టిందని, కేరళ, తమిళనాడు, తెలంగాణ ,బెంగాల్, ఢిల్లీ ప్రభుత్వాలను పడగొట్టాలని చూస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో సిపిఐ ,సిపిఐఎం బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుగుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సమావేశంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ ,మండల కమిటీ సభ్యులు నారబోయిన శ్రీనివాసు, శిలా రాజయ్య ,రుద్రారపు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలు

హుజూర్ నగర్ అక్టోబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో మాధవ గూడెం గ్రామంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు టౌన్ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి ఇందిరాగాంధీ 38వ వర్ధంతి పురస్కరించుకొని పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు. బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కొని ఆడారు తెలంగాణ ప్రజలు బాగుపడాలంటే మరల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ మండల ఉపాధ్యక్షురాలు మెండెం రమణ, మఠంపల్లి మండల అధ్యక్షురాలు ధారావత్ శాంతి, చప్పిడి జయమ్మ, సంధ్య, జయమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.





## పేద విద్యార్థుల చదువులకు ఐక్యత ఫౌండేషన్ అండ

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన గుల్ల వెంకటేష్ పీ సెట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించారు వెంకటేష్ పై చదువుల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 5 వేల ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి వెంకటేష్ కు వెల్దండ మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి గతంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన వెంకటేష్ నిర్దేశించి ఆకాంక్షించారు . క్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు

## ఒకేషనల్ కాలేజీలో ఏబీవీపీ నూతన సభ్యత్వ నమోదు :: రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్

దేవరకొండ అక్టోబర్ 31 వార్త మిర్రర్ : దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు దేవరకొండ ఒకేషనల్ కళాశాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని, ఎన్నో సేవా కార్యక్రమాలతో ఏబీవీపీ ముందుకు వెళ్లడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా కళాశాల కమిటీ కూడా ఎన్నుకోవడం జరిగింది.కళాశాల ఎన్నిక భాగంగా అధ్యక్షురాలు గా పెండ్యాల కావ్య, కళాశాల కార్యదర్శిగా పగడాల కార్తీక్ ఉపాధ్యక్షురాలుగా శ్రీరామదాసు అనూష, ఉప కార్యదర్శిగా చిత్రియాల రాము,రాజేష్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సెల్ఫీ విత్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో నగర కార్యకర్తల సిద్దు,సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ అధికారులు



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని గుండ్లకర్తి గ్రామంలో రాత్రి 11:30 సమయంలో తహసిల్దార్ పి సుమన్ ఆదేశాల మేరకు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఆర్ ఐ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి సుమన్ మాట్లాడుతూ కొందరు అక్రమార్కులు నిరుపేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని మండలంలోని వివిధ గ్రామాలలో లబ్ధిదారుల నుంచి సేకరించి లాభాల కోసం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే పక్క సమాచారంతో గత కొద్ది రోజుల నుంచి రెవెన్యూ అధికారులను మండలమంతా నిఘా ఉంచడం జరిగిందని, ఈ క్రమంలో మొగుళ్ళపల్లి ఆర్ఐ సురేందర్ రెడ్డికి వచ్చిన పక్క సమాచారంతో బొలెరో వాహనంలో తరలిస్తున్న 12 క్వింటాల రేషన్ బియ్యాన్ని గుండ్లకర్తి గ్రామంలో పట్టుకొని బియ్యాన్ని సీజ్ చేసి మొట్లపల్లి రేషన్ డీలర్ బజ్జూరి చంద్రమౌళికి అందజేసినట్లు తెలిపారు. బొలెరో వాహనాన్ని స్థానిక పోలీసులకు అప్పచెప్పి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న కదం రాజు అనే వ్యక్తిపై (6,ఎ) కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి దాడులలో వీఆర్ఏలు పి పరమేష్, తోకల భూమయ్య, జి సమ్మయ్యలు పాల్గొన్నారు.


# ఇక క్రెడిట్ కార్డులకు ఫుల్ గిరాకీ.. ఎందుకో తెలుసా?!

ఎ గతంతో పోలిస్తే గ్రాసరీ కొనుగోళ్లలో క్రెడిట్ కార్డు వాడకం పెరుగుతున్నది. ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబర్ నెలలో క్రెడిట్ కార్డుల వాడకం 14 శాతం ఎక్కువైంది. గణేష్ చతుర్థితో పండుగల సీజన్ ప్రారంభం కావడం కూడా క్రెడిట్ కార్డుల వాడకం పెరిగిందని చెబుతున్నారు. ఆన్‌లైన్ వ్యయం మాత్రం 0.7 శాతమే పెరిగింది. ఆర్బీఐ ఆదేశాలకు అనుగుణంగా ఏడాది పాటు ఇన్‌యాక్టివ్‌గా ఉన్న క్రెడిట్ కార్డులను బ్యాంకులు రద్దు చేస్తున్నాయి. ఆగస్టులో స్టోర్లలో క్రెడిట్ కార్డులతో రూ.67,414 కోట్ల విలువైన లావాదేవీలు జరిగితే, గత నెలలో రూ.77,267 కోట్ల విలువ గల ట్రాన్సాక్షన్స్ చోటు చేసుకున్నాయి.ఆగస్టులో ఈ-కామర్స్ సంస్థల్లో వస్తువుల కొనుగోలుకు రూ.44,943 కోట్ల విలువైన క్రెడిట్ కార్డు లావాదేవీలు జరిగితే, గత నెలలో స్వల్పంగా రూ.45,287 కోట్లకు పెరిగాయి.




## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

గణపురం : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన చింతకింది భద్రయ్య ఇటీవల క్రిమి సంహారక మందు తాగి మరణించగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు బోడిగ వసంత శంకర్ గౌడ్ అతని కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## దామెరలో బైక్ ర్యాలీ ప్రారంభించిన
# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలంలోని దామెర నుండి మునుగోడు వరకు చేపట్టిన బైక్ ర్యాలీని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, స్థానిక బిజెపి నేతలతో కలిసి దామెర గ్రామంలో ప్రారంభించారు. దామెర నుండి మునుగోడు వరకు సాగిన బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు దామెర గ్రామంలో బిజెపి సీనియర్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గడప గడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు.





## టిఆర్ఎస్ గెలుపుకై ఒగ్గు కళాకారులచే డోలు వాయిద్యాలతో గడపగడపకు ప్రచారం

### కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్

మునుగోడు ఎన్నికల్లో భాగంగా ర్యాకల శ్రీనివాస్ నేతృత్వంలో ఒగ్గు కళాకారులచే డోలు వాయిద్యాలతో ప్రజలను ఆకట్టుకునేలా ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భువనగిరి కాస్పూర్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ గెలుపుకు సోమ నాగరాజు వినూత్న ప్రదర్శన

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా గజ్వేల్ ప్రాంతానికి చెందిన సోమ నాగరాజు మునుగోడు నియోజకవర్గం లో కారు గుర్తుకు ఓటు వేయాలని వినూతన ప్రచారం చేస్తున్నాడు





## దళితవాడలో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, సర్పంచ్ శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్ గ్రామంలో కొత్తపేట కాలనీలో దళితవాడలో ఎర్రోళ్ల గాలయ్య ఇంట్లో భోజనం చేసి కాలనీ ప్రజలతో మాట్లాడుతూ దళిత బంధు తో దళితుల జీవితాల్లో వెలుగు నింపింది కేసీఆర్ అని అన్నారు అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు ఎన్నికల ఇన్చార్జి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సర్పంచ్ శ్రీహరి ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు చిలువేరు బిక్షం తెలంగాణ బిక్షం డాక్టర్ లింగస్వామి పాల్గొన్నారు



## కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోటే ప్రజలు సంతోషంగా ఉన్నారు.

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి

యాదాద్రి వార్తమిర్రర్ : మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కారు గుర్తుకు ఓటు వేయాలని మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వృద్ధులు ఆసరాపింఛన్లతో ఆనందంగా ఉన్నారని అన్నారు




## బహుజనులు అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ సర్కార్ రావాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వడ్డెర ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పరిపాలన అంతం కావాలని బహుజనులు అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు బురా నరసయ్య గౌడ్ అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ బిజెపి నాయకులు సీతగోని హరిశంకర్ బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు

# బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లు ఖాయం



### ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి

### కారు గుర్తుకు ఓటు వేయాలని సూచిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఓటు వేసి బ్యాలెట్స్ ని చూపిస్తూ ఇంటింటా ప్రచారం సాగిస్తున్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టడం ఖాయమని మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లి మండలంలోని రేవల్లి.తుమ్మలపల్లి గ్రామపంచాయతీ లో ఎమ్మెల్సీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ గడపకూ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించీ ప్రజలకు వివరించారు.కాంట్రాక్టుల కోసమే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని విమర్శించారు. ఓటుతోనే మునుగోడు ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముడేండ్లలో చేయని అభివృద్ధి ఏడాదిలో ఏం చేస్తాడని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ గారు ప్రత్యేక నిధులు కేటాయించి ఈ నియోజకవర్గనికి అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# మర్రిగూడ మండలంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

మర్రిగూడ అక్టోబర్ 31 వార్తా మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపుకోసం మర్రిగూడ మండలం వట్టిపల్లి,రాజపేట తండా, కొండూరు,తూర్పుతాండ లలో సోమవారం నాడు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు.. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తూ విపక్షాలకు మంచి గుణపాఠం మునుగోడు ప్రజలు ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన అన్నారు.. మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి మీ ఇంటి ఆడబిడ్డ ని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు... ఈకార్యక్రమంలో పీసీసీ నాయకులు కొండూరు గ్రామ ఇంఛార్జీ సిరాజ్ ఖాన్. చింతపల్లి ఎంపీపీ భవాని-పవన్.మాజీ జడ్పీటిసి హరి నాయక్. చింతపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి.యూవజన కాంగ్రెస్ నేత కొర్ర రాంసింగ్ నాయక్.కాంగ్రెస్ నేతలు గౌడ్. ఫుల్ సింగ్ నాయక్.వసంత్. శేఖర్ గౌడ్.ఖాలీళ్. వడిత్య హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాల్‌రెడ్డిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించుకుంటాం

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 31 : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలోని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్దతుగా చౌటుప్పల్ మండలం లోని మజీద్ గూడెం మరియు జై కేశారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందిదని బీజేపీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్. అధ్యక్షులు రంగుల శంకర్ నేత అన్నారు. ఈసందర్భంగా మునుగోడు అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవిని త్యాగం చేయడంతో దాదాపు 84 మందికి పైగా ఎమ్మెల్యేలు 14 మంది మంత్రులు మునుగోడుకు వచ్చి మునుగోడు నియోజకవర్గంలో ఊరూరా వాడవాడలా తిరిగే విధంగా చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మద్దతు నిలిచి మళ్లీ ఆయన్నే బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించుకుంటామని ధ్దిమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ లోని బిజెపి మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు సంతోష్ గుప్తా,




జోగారావు, కమల్, సునీల్ నేత, రామ్ నాయక్, రాఘవేంద్ర చారి, సంగ గణేష్, ముచ్చర్ల యాదగిరి, వీర్ల బుజ్జి, బొమ్మ యాదగిరి, గజం శ్రీనివాస్, శ్రీదర్ తదితరులు పాల్గొనారు

# బీజేపీకి ఓటు ప్రజా సంక్షేమానికి చేటు: కప్పాటి పాండురంగారెడ్డి



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 31 : మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంచార్జిగా వున్న పస్నూర్ లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెడుతున్న పథకాలు దేశంలో ఏ ఇతర రాష్ట్రలలో లేవని రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేసిఅర్ విన్నూత్న పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుంటే. మోడీ పాలనలో బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేండ్లలో మూడింతలు పెరిగి ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు సామాన్యుడు కడుపునిండా తినటానికి కూడా భయపడే పరిస్థితి దాపురించింది. గ్యాస్, బియ్యం, పాలు, పప్పు, చింతపండు,గోధుమ,చక్కెర, వంట నూనె, కారం పసుపు, ఉప్పు ఇలా దేన్ని ముట్టుకున్నా ధరలు భగ్గుమంటున్నాయి. ఇలాంటి పరిస్థితులలో వ్యక్తిగత స్వార్థం కోసం రాజీనామా చేసిన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటిచేస్తన్న బీజేపీకి ఓటు వేస్తే అసమర్ధతను సమర్ధించిన వాళ్ళ ను అవుతామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో కందుకూరు జడ్పిటిసి జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి అందుగుల సత్యనారాయణ, మన్నే జయందర్ ముదిరాజ్ సురసాని రాజశేఖర్ రెడ్డి కళ్ళెం సదానంద్ గౌడ్,నందినేనిసురేందర్ రెడ్డి,కొలాన్ విఘ్నేశ్వర్ రెడ్డి,బొక్క దీక్షిత్ రెడ్డి కార్తీక్, సంతోష్ ముదిరాజ్, కాకి రాములు,దేవేందర్, జంగయ్య, ఆనంద్,పద్మ రెడ్డి,గీత,సునిత రెడ్డి,శైలజా రెడ్డి,ఊర్మిలా రెడ్డి, స్వప్న రెడ్డి యాలాల శ్రీనివాస్ సురేష్ తదితరులతో కలసి కప్పాటి పాండురంగా రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు మీద ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు



## కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి భారీ మెజారిటీ వస్తుంది

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 31 : నవంబర్ మూడో తేదీన జరిగే మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అధిక మెజారిటీతో గెలవడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి తెలిపారు ఈరోజు చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామపంచాయతీ లోని సింగరాయ చెరువు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు నరేందర్ రెడ్డి తెలియజేశారు ప్రచారంలో మేము ఊహించిన దాని కన్నా ఎక్కువ స్పందన వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి తో పాటు నల్ల గోవర్ధన్ రెడ్డి మంద వెంకటరెడ్డి మంద రాజు నీవూరి మహేందర్ రెడ్డి చెప్పిడి దామోదర్ రెడ్డి బోరంవెంకట్ రెడ్డి యాట నాగరాజు యాట ముత్యాలు నీళ్ల రామస్వామి పగిళ్ల మల్లమ్మ పగిళ్ల పద్మా రెడ్డి యాట నరసింహ యాట గోవర్ధన్ యాట పద్మ యాట మంజుల



## మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం: దుబ్బాక వెంకటరెడ్డి

చిట్యాల వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తరఫున ప్రచారం నిర్వహించడానికి సోమవారము నాడు చిట్యాల మండలం నేరడ గ్రామం నుండి జిల్లా కాంగ్రెస్ నాయకులు దుబ్బాక వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చౌటుప్పల్ వరకు నిర్వహించి ప్రచారం చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ. మునుగోడులో అధికార టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతి మునుగోడు ఆడబిడ్డ అత్యధిక మెజారిటీతో గెలవబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డగాని నరసింహ,నాయకులు సముద్రాల శంకరయ్య,వడ్డగాని యాదయ్య, వడ్డేపల్లి రాములు, రాపోలు యాదయ్య,కొంపల్లి లింగస్వామి




## మునుగోడు ఉప ఎన్నికలలో అరే గూడెం నాయకులతో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : మునుగోడు నియోజకవర్గం మునుగోడు ఉప ఎన్నికలో భాగంగా సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగామ గ్రామం ,అరేగుడెం నాయకులతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ వెల్దండ జడ్పీటీసీ విజితా రెడ్డి,జనగం సర్పంచ్ కళమ్మ, ఎంపీటీసీ పెంటయ్య,మాడుగుల మండల పార్టీ అధ్యక్షుడు. జైపాల్ రెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ లు లచ్చిరాం నాయక్,గోపాల్, ఏ ఎం సి డైరెక్టర్ లు నుకం శేఖర్,నిరంజన్ జీ,రమేష్ నాయక్,వీరయ్య,లాలయ్య గౌడ్,జైపాల్ నాయక్,ఈశ్వరయ్య,జమ్ముల శ్రీకాంత్,కిషోర్,పవన్ రెడ్డి,గోపాల్ నాయక్,అనిల్,రవి,విక్రమ్ కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ప్రజాప్రతినిధులు, స్థానిక టీ. ఆర్.ఎస్ ,సీపీఐ, సీపీఎం, ఏ ఐ ఎస్ ఎఫ్. నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు



## కూసుకుంట్ల గెలుపే లక్ష్యంగా బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి ప్రచారం

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూచికుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకుడు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ శ్యామసుందర్ రెడ్డి మాట్లాడుతూ..టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని మునుగోడు నియోజకవర్గం ప్రజలంతా బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.






## ఇంటికి టిర్ఎస్ పార్టీ ప్రచారం

భువనగిరి అక్టోబర్ 31 వార్త మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల జై కేసర గ్రామంలో గడపగడపకు తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారిని కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం తెరాస భువనగిరి మండలం పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు గారి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్. బాల్గురి మధుసూదన్ రెడ్డి. జక్క రాఘవేంద్ర రెడ్డి. అతికం లక్ష్మీనారాయణ గౌడ్. అబ్బగాని వెంకట్ గౌడ్. ర్యాకల శ్రీనివాస్. సిలివేరు మధు. పల్లెపాటి రవికుమార్. టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం: మాజీ మంత్రి శ్రీధర్‌బాబు



### మునుగోడు ప్రజలు పార్టీలకి అతీతంగా ఏకం కావాలి :కేతావత్ భీల్యా నాయక్, ప్రకాష్ రెడ్డి

మల్రిగూడ అక్టోబర్ 31 వార్తా మిర్రర్ : మునుగోడు నియెజాకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా మర్రిగూడ మండలలో రాంరెడ్డి పల్లి,ఇందుర్థి,కొట్టాల గ్రామాలలో మాజీ మంత్రి ప్రస్తుత శాసన సభ్యులు శ్రీధర్ బాబు,శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి తో కేతావత్ భీల్యా నాయక్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. భారత దేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఆడ బిడ్డ పాల్వాయి స్రవంతి ని గెలిపించుకోవాలని,మునుగోడు ప్రజలు పార్టీలకి అతీతంగా ఏకం కావాలి అని అయన అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే నియోజకవర్గ ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్ది శ్రీనివాస్,ముద్దం నర్సింహ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా సంస్థాన్ సర్పంచ్ శ్రీహరి గారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

## మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ విజయం

### అమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : మునుగోడు నియోజకవర్గం నారాయణపూర్ మండల్ జనగాం గ్రామ పంచాయతీకి చెందిన వారు హైదరాబాద్ లోని నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి టిఆర్ఎస్ పార్టీ కారుకి గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మండల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడ అర్జున్ రావు వైస్ ఎంపీపీ అనంత్ రెడ్డి జనగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## డబ్బుకట్టలతో దొరికిపోయిన బిజెపి కార్యకర్త, ఈటెల రాజేందర్ వ్యక్తిగత సహాయకుడు



యాదాద్రి వార్త మిర్రర్, జూబ్లీహిల్స్: మునుగోడు ఉప ఎన్నిక కోసం తరలిస్తున్న రూ.89.91లక్షల నగదును హైదరాబాద్ వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ సమీపంలో దాడులు నిర్వహించగా.. ఓ కారులో తరలిస్తున్న నగదు పట్టుబడింది. కారులో ఉన్న వ్యక్తిని కడారి శ్రీనివాస్‌గా గుర్తించారు. ఆయన భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యక్తిగత సహాయకుడు జనార్దన్‌కు డ్రైవర్‌గా తేల్చారు. నగదును జూబ్లీహిల్స్‌లోని త్రిపుర కన్‌స్ట్రక్షన్ కంపెనీ నుంచి మునుగోడు తరలిస్తున్న క్రమంలో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. కారు, నగదును స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

# కడుపునిండా అన్నం పెట్టినవ్ సల్లంగా ఉండాలి చెల్లెమ్మ

**ఎర్రోళ్ల లింగయ్య ఆహ్వానం మేరకు భోజనం చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి**

**దళితులు కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్‌బీ : చెల్లెమ్మ పప్పుచారు బాగుంది కడుపునిండా అన్నం పెట్టినవ్ నువ్వు చల్లగా ఉండాలి తల్లి అంటూ ఆప్యాయంగా మాట్లాడుతూ దళితవాడల్లో దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి.ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం దళితవాడలో గడపగడప ప్రచారం నిర్వహించి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు.బీజేపీ ఎమ్మెల్యేలు కేంద్రం నుంచి వారి నియోజకవర్గాలకు ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.దళిత సర్వతోముఖాభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని తెచ్చి పది లక్షల రూపాయల్ని తన ఇష్టం వచ్చిన వ్యాపారం చేసుకుంటూ అభివృద్ధి చెందడానికి అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఈ పథకాన్ని సైతం మునుగోడు ప్రజలకు అందకుండా చేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని, ఈ ఉప ఎన్నిక ఎవరి స్వార్థం కోసం వచ్చిందో ప్రశ్నించుకోవాలన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఉద్దేశంతో దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపట్టని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి తెలిపారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం దళితవాడలో ఎర్రోళ్ల గాలయ్య కుటుంబంతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి,పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,లారీ బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యలగూడెం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కొయ్యలగూడెం గ్రామంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈరోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొని గ్రామంలో పర్యటించారు. కాలనీ వాసులు నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బబీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన వృద్దులకు ఈవీఎం బ్యాలెట్ నమూనాను చూపెడుతూ అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుసుకుంట్ల గెలవాలని ప్రచారం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నికల భాగంగా మండల కేంద్రంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలువాలని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సాధు వెంకన్న సుజాత ఇంట్లో ఓటును చూపిస్తూ అభ్యర్దించారు,తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీ గెలిపించుకొని మునుగోడులో తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య సంఘానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నందున టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దయాకర్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మిర్యాలగూడెం మున్సిపల్ చైర్మన్ తిరునాగర్ భార్గవ్, హాలియా మున్సిపల్ చైర్మన్ వెంపాటి శంకరయ్య, వెంకటేశ్వర్లు, గార్లపాటి దామోదర్,సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విరమళ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజల మధ్య ఉన్న ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి.. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కుసుకుంట్ల అరుణ.

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : నిరంతరం ప్రజల కోసం, ప్రగతి కోసం పరితపించే టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ.ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో ఆమె గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ను గెలిపిస్తాయని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కె దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ, కాంగ్రెస్‌నాయకుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఎంపీపీ గుత్తా ఉమాదేవి, సర్పంచ్ శ్రీహరి,ఎంపిటిసి బచ్చన గోని గాలయ్యా యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం ,లారీ బిక్షం పాల్గొన్నారు.



## సేవ్ డెమోక్రసీ. సేవ్ మునుగోడు. స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఒకరు రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఒకరు నియోజకవర్గంలో విచ్చలవిడిగా డబ్బుని మద్యాన్ని. మండల కేంద్రాలలో డంపు చేసి డబ్బులు ఇచ్చి మందు పోసి ఓట్లు కొనాలని చూస్తున్నారని టీఆర్ఎస్ బిజెపి నాయకుల ఇండ్లలో సోదాలు చేయాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో కందండి మణిపాల్ రెడ్డి. నక్క యదీశ్వర్. ఉదరి మల్లేష్ గట్టుపురి నరేష్ బాణాల ద్రోణాచారి స్వతంత్ర అభ్యర్థులు

# ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వాళ్ళ యోగక్షేమలను తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్

**దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళం ఐక్యత ఫౌండేషన్**

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**బైరపూర్ గ్రామాని శష్య శ్యామలంగా చేస్తానన్న ఐక్యత ఫౌండేషన్**

**ప్రజల కన్నీళ్లు తుడుస్తున్నాయి ఐక్యత ఫౌండేషన్**

**విద్యార్థుల చదువు కోసం పెద్దపీట ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**ఉపాధి లేని యువకులను తీర్చి దిద్దుతామన్న ఐక్యత ఫౌండేషన్**



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం బైరాపూర్ గ్రామం రావిచెట్టుబావి గ్రామాలను సందర్శించిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామంలోని ప్రజలు రాఘవేందర్ రెడ్డి కి అపూర్వ స్వాగతం పలికారు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం గ్రామదేవతలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఐక్యత చైర్మన్ రాఘవేందర్ రెడ్డి పలువురు రాఘవేందర్ రెడ్డి ని గజమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు గ్రామంలోని ప్రజలను ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు గ్రామ అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరించాలని రాఘవేందర్ రెడ్డి కోరిన గ్రామాల ప్రజలు ప్రజల కోరిక మేరకు గ్రామాని అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు గ్రామంలోని పలు సమస్యలను ప్రజలు ఐక్యత చైర్మన్ రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు బైరాపూర్లో పాఠశాల విద్యార్థులకు వంట గది లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు ఈ సందర్బంగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాల వంటగది తో పాటు వాటర్ ఫిల్టర్ అందిస్తానని నూతనంగా నిర్మించనున్న ఆంజనేయస్వామి దేవాలయనిర్మాణానికి రెండు లక్షల రూపాయలు మదేళ్ల అయ్యా ఆలయ నిర్మాణానికి సిమెంటుతో పాటు స్వామివారి విగ్రహాన్నిఅందిస్తానని తొమ్మిది గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి యాభై వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రిల్స్ఏర్పాటు చేయిస్తామని గ్రామంలోని యువకులకు క్రికెట్ కిట్టుతోపాటు వాలీ బాల్ కిట్టు అందిస్తామని తెలిపారు గ్రామం లోని ప్రజలందరు ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకుందామని గ్రామంలోని ప్రతిష్టించిన విగ్రహాల వద్ద ధూప దీప నైవేద్యాలు నిత్యం వెలగాలని అదేవిధంగా చూసుకునే బాధ్యత మనందరిపై ఉంది మనం పుట్టి పెరిగిన గ్రామా0 అభివృద్ధికి తలా చేయి వేస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఎక్కడ ఉన్నా సరే గ్రామాల అభివృద్ధికొరకు మనమందరం ముందుకు రావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రావి చెటు బావి తాండ అభివృధిపరుస్తాం ఉబ్బలగట్టుతాండ.గ్రామపంచాయతీ పరిధిలోని రావిచెట్టు బావి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు మున్న సాద్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తండా వాసుల కోరిక మేరకు మున్న సాదుదేవాలయ ప్రహరీగోడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఐక్యతా పౌండేషన్ ద్వారా నిధులు అందిస్తామని తెలిపారు గ్రామంలోని యువకులను అన్నివిధాలా ప్రోత్సహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి సురేష్ రెడ్డి. రాజు యాదవ్ జంగయ్య రాంచంద్రయ్య రవీందర్ రెడ్డి మల్లేష్ గౌడ్ శ్రీశైలం గౌడ్ నర్సింహ్మా వెంకటేష్ నిరంజన్ వెంకట్ నాయక్ భీమ్యానాయక్ సర్పంచ్ వరలక్ష్మి పంతుల్ల నాయక్ మాజీ సర్పంచ్ లాలూనాయక్ జయరాం నాయక్ వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం శ్రీను నాయక్ ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్. చంద్రశేఖర్. కొండల్. మహేష్. భాస్కర్. శివ. మహేష్ నాయక్. రాహుల్ నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు



## చిట్యాల పురపాలక సంఘం కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పురపాలక సంఘం కార్యాలయం నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గ రెడ్డి మున్సిపల్ మేనేజర్ సుజిత్ ఫాతిమా, జూనియర్ అసిస్టెంట్ శంకరయ్య, కే వెంకన్న తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గాయపడిన వ్యక్తికి అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన సంటి యాదగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5 వేల రూపాయల ను ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలరాజు,రమేష్ గౌడ్, మహేష్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్,హసన్,షఫీ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ రజకుల జన్మ హక్కు:గోపి రజక



హైదరాబాద్, వార్త మిర్రర్ : హైదరాబాద్ హబ్సిగూడ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సిద్ధించి 75 సం.లు అయినా రజక కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా పురోగతి సాధించలేకపోవడం సాంఘీక బహిష్కరణలకు గురికావడం స్త్రీలపై హత్యలు హత్యాచారాలకు గురికావడం పనికి తగిన వేతనం రాకపోవడం నేటికీ వెట్టిచాకిరి కులంగానే సమాజంలో బతకడం వీటన్నింటినీ తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు,ఎంపీలకు,మంత్రులకు అనేక పర్యాయాలు మెమోరండాల ద్వారా విన్నవించుకున్నాం కాని నేటికీ తెలంగాణ సిద్ధించి 8 సం.లు అవుతున్న ప్రభుత్వంలో ,ప్రతిపక్షంలో ఎలాంటి చలనం లేకపోవడం చాలా బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా రజకుల పరిస్థితులు జీవన విధానాలపై ఒక కమిటీ వేసి అధ్యాయనం చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతే కేంద్ర ప్రభుత్వం చేయడానికి సిద్దంగా ఉందని కేంద్ర సోషల్ జెస్టిస్ మినిస్టర్ రాందాస్ అత్వావే డిల్లీలోని తన కార్యాలయంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీతో అన్నారని గుర్తుచేశారు.అదేవిధంగా కేంద్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కి కూడ మెమోరండం ఇవ్వడం జరిగింది..ఎస్సీ రజకుల జన్మ హక్కు అది అమలు చేయని పక్షంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని అన్నారు.

# 2023 లో ఎమ్మెల్యే గా పోటీ: గోలి శ్రీనివాస్‌రెడ్డి

## కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల గుండెల్లో గోలి శ్రీనివాస్ రెడ్డి గెలుపు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 31 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ మండలంలో గల నారాయణపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్రీయ సమితి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల ఆత్మబంధువుగా నిలిచిపోతున్నాడు. యువతలో ఉత్సాహం నింపుతూ ప్రతి గ్రామంలో, మండలంలో, మునిసిపాలిటీలలో, మొత్తంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామ గ్రామాన తనకు క్రీడలపై ఉన్న అభిమానాన్ని చాటుతూ యువత క్రీడల్లో రాణించేందుకు తన వంతు సహకారంగా మండల కేంద్రాలలో గ్రామాలలో క్రీడలు నిర్వహిస్తూ యువతని ప్రోత్సహిస్తున్నాడు గోలి శ్రీనివాస్ రెడ్డి. ఇందుకు ఉదాహరణగా కల్వకుర్తిలోని మినీ స్టేడియంలో 50 వేల రూపాయల ప్రైజ్ మనీతో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించాడు. ఈ క్రికెట్ టోర్నమెంటులో జిల్లాలోని పలు గ్రామాల నుండి చాలా వరకు క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్సాహంతో ఉల్లాసంతో క్రీడలు ఆడుతూ నిర్వాహకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కి చెడు పేరు లేకుండా క్రీడలను నిర్వహించారు. ఇలా గ్రామ గ్రామాన క్రీడలు నిర్వహిస్తుండటంతో గ్రామాలలోని యువత గోలి శ్రీనివాస్ రెడ్డి నీ ఎంతగానో అభిమానిస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన క్షణాల్లో ముందు వాలిపోయే వ్యక్తి గోలి శ్రీనివాస్ రెడ్డి. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే గోలి శ్రీనివాస్ రెడ్డికి ఉన్న నైజం ప్రతి ఒక్కరినీ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆదుకోవడమే గోలి శ్రీనివాస్ రెడ్డికి ఉన్న మంచి మనసును మానవత్వాన్ని చాటి చెప్తుంది. ఎంతో అంకితభావంతో ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తిస్తూ రాష్ట్ర పార్టీ అధినాయకత్వం ఏదో విధంగా గోలి శ్రీనివాస్ రెడ్డి సేవలను గుర్తించి తగిన న్యాయం చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. మొత్తంగా కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల ఆత్మబంధువుగా అభిమాన నాయకుడిగా కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల గుండెల్లో



చెరగని ముద్ర సంపాదించుకున్నాడు గోలి శ్రీనివాస్ రెడ్డి. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అధిష్టానం ఆశీస్సులు అన్ని కలిసి వస్తే ఈసారి జరగబోయే 2023 లో జరగబోయే అసెంబ్లీ ఎలక్షన్లలో గోలి శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ కాయంగా కనిపిస్తోంది అని కల్వకుర్తి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 2023 ఎలక్షన్లలో గోలి శ్రీనివాస్ రెడ్డికి టికెట్ లభిస్తే తనదే విజయమని గోలి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పార్టీ కార్యకర్తలు అంటున్నారు



## ఛత్ పూజ కార్యక్రమం పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్ ఏ బ్లాక్ లోని బిహారీ వాసులు ఎంతో పవిత్రంగా సూర్యుడు ఉదయించే సమయంలో పూజించే ఛత్ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, ప్రమోద్ కుమార్ సింగ్, సునీల్ కుమార్ సింగ్ ,మనోజ్ చౌదరి, ప్రభాషా, రామ్ పర్వేష్, ఎంపీ యాదవ్, రవికుమార్, బబ్లు సింగ్, సాంబయ్య,అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నల్లమోతు భాస్కరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాములకు బిక్ష

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ నందు గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎన్. బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి మాల ధరించిన స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎన్ బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మరియు మాజీ శాసన సభ్యులు, తిప్పన విజయ సింహ రెడ్డి, తో కలిసి అయ్యప్ప స్వామి పూజ అనంతరం అన్న ప్రసాదాన్ని స్వాము లకు భిక్ష ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివమాల మాల దారణ స్వాములకు ఈరోజు నుండి 45 రోజుల వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో భిక్ష ప్రతిరోజు ఉంటుందని మాల ధరించిన స్వాములు ఈ బిక్షని స్వీకరించాలని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, తెరాస నాయకులూ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, తెరాస పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనవాత్ చిట్టిబాబు నాయక్, కౌన్సిలర్ ఇలియాస్, తెరాస పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, ఉబ్బపల్లి మధు సుధన్, పునాటి లక్ష్మీనారాయణ, పత్తిపాటి నవాబ్, ఖాదర్, ఎన్బిఆర్ ఫౌండేషన్ సభ్యులు తిరుమలగిరి వజ్రం, సాదినేని శ్రీనివాస్, ఆయిల్ శ్రీను, కందగట్ల అశోక్, ఐల వెంకన్న, కుప్పాల సుబ్బారావు, మెరుగు సంజయ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఘంట శ్రవణ్ రెడ్డి, రేడబోతు సంతోష్ రెడ్డి, హరిబాబు, కనకయ్య, శ్రీహరి, గురు స్వాములు, ఆలయ కమిటి సబ్యులు పలువురు పాల్గొన్నారు.





## ఘనంగా కార్తీక మాస పూజలు

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో కార్తీక మా సోత్సవ వజ్రగ్రధిత పాశుపత మహా రుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహాఅన్నదాన మహెూత్సవములు అత్యంత వైభవముగా శైవాగమోక్త ముగా ప్రముఖ శైవాగమ పండి తులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సం పత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున నిర్వహించబడుచున్నాయి. సోమవా రము సందర్భముగా ఉదయం 5 గంటలకు. సుప్రభాతసేవ, మహా న్యాసపూర్వక విశేషోత్సవము, ద్వాదశజ్యోతిర్లింగ భద్ర మండల పూజ, ఉదయం 10 గంటలకు. వ్యవసాయమార్కెట్ ఛైర్మన్ బండిసా రంగపాణి, కౌన్సిలర్ రమాదేవి మహాఅన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు. ఆకాశదీపోత్సవము, చతుర్వేద పారాయణము, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వాస్తవ్యులు వేముల రవిచందర్ లక్ష్మీ , ఆలయధర్మకర్తలు ,పోచు సుజాత రాజు,కందుకూరి శ్రీధర్ ,యర్రం రాజు,రఘుపతి, పాల్గొన్నారు.



## పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం :: నూనె రామస్వామి

దేవరకొండ అక్టోబర్ 31 వార్త మిర్రర్ : ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఎఐటియుసి.మాజీ నియోజకవర్గ కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి ఎగరవేశారు అనంతరం ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి నూనె రామస్వామి మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఏఐటిసి స్థాపించడం జరిగిందని బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదుల నుండి విముక్తి చేయుటకు స్వాతంత్ర సంగ్రామం లో కార్మికులను సంఘటితం చేసి వీరోచిత పోరాటం నడిపిన ఏఐటిసి నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టాలు సాధించుకోవడం జరిగిందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుకోడులుగా కుదించి కార్పోరేట్ సంస్థలకు గుప్తా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు నష్టం కలిగించే విధంగా మార్పులు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు నీలా వెంకటయ్య, అలముని మల్లయ్య,కార్మికులు బూషరాజు మహేష్, గోదాసు కృష్ణయ్య, వెంకటయ్య, శీను తదితరులు పాల్గొన్నారు..



## ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 31 : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు. వారు అక్కడే ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు.జువ్వాడి కృష్ణ రావు.మాట్లాడుతూ భారతదేశ సత్వర అభివృద్ధి కోసం బ్యాంకులను జాతీయకరణ చేశారని,నిరుపేదలకు ఊరూరా ఇందిరమ్మ గృహాలు నిర్మించిన గొప్ప నేత ఇందిరాగాంధీ. అని అన్నారు.ఇందిరాగాంధీ.భారతదేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు నడిపిస్తూ భారత రాజకీయాలను శాసించిన భారతదేశపు మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగెట్ మెబంర్ ఎల్లాల జలపతి రెడ్డి.మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేశం. రాజేష్. శ్రీనివాస్. నర్సయ్య.మధు.తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ నెహ్రూ యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి వేడుకలు

దేవరకొండ అక్టోబర్ 31 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో ఉదయం 7 గంటలకు స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము వరకు టు కే రన్ ను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.టి జెండా ఊపి టూకే రన్ ప్రారంభించారు.. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రా పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము ఆవరణలో, బీసీ హాస్టల్ ఆవరణలో, పలు కాలనీలో సందర్శిస్తూ కాలనీవాసులకు అవగాహన పెంపొందించే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.టి మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, యువత ఇలాంటి సమాజ సేవ కార్యక్రమాలకు ముందుండాలని, మనం అందరం కలిసి ప్లాస్టిక్ ని నిషేధించాలి అని ఆయన అన్నారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన అమరవీరులని ఎప్పుడు మరువద్దని వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని వారి ఆశయాల కోసం పోరాడాలని, ప్రతి ఒక్కరూ వారి వారి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా బుట్టలల్ల వేయాలని, ఈ సందర్భంగా ఆయన అన్నారు... సమాజసేవ కార్యక్రమంలో యువత ముఖ్యపాత్ర పోషించాలని ఆయన ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రవీణ్ సింగ్, మొయినుద్దీన్ శంకర్ గౌడ్ కొండల్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పంతులాల్, తాళ్ల సురేష్, రాజకుమార్ రెడ్డి, రామకృష్ణ, ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామల, భవాని ,భాస్కర్, జయరాములు, నరేష్, డాన్స్ మాస్టర్ క్రాంతి ,రాక్ స్టార్ రమేష్, సందీప్, వివిఆర్, కుమార్, ఆంజనేయులు, శేఖర్,




ఆర్య ,కాజా ,గోపాల్, కరాటే మాస్టర్ శ్రీను, వెంకట్ డాన్స్ మాస్టర్ జగన్, సలీం , పౌల్ రాజ్, అంజుమ్ ,అనిత, స్వాతి ,ప్రసన్నా లక్ష్మి , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, ట్రైబల్ స్కూల్ విద్యార్థి విద్యార్థినీలు సిబ్బంది, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది, రవీంద్ర భారతి స్కూల్ సిబ్బంది, నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు..



## మునుగోడులో బీఎస్పీ వెంటే బీసీలు
## దాసు సురేశ్ ,కన్వీనర్ - బీసీ రాజ్యాధికార సమితి
## ఏనుగుకు ఓటేసి బీసీల ఆత్మగౌరవ బావుటా ఎగరేద్దాం!

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 31 : Bsp అభ్యర్థి అందోజు శంకరాచారికి మద్దతుగా బీసీ రాజ్యాధికార సమితి నిలిచింది.. మునుగోడు నియోజక వర్గంలో అధిక శాతం (68%) బీసీలు ఉండగా దురదృష్టవశాత్తూ ప్రధాన పార్టీలేవి బీసీ అభ్యర్థులను ఎన్నిక బరిలో నిలపక పోవడం ఆయా పార్టీలు బలహీన వర్గాలను నయవంచనకు గురి చేయడమేనని దాసు సురేష్ ఆరోపించారు. సోమవారం బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ కార్యాలయం లో పార్టీ అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తో బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ భేటీ అయిన పిదప నియోజకవర్గ పరిస్థితులపై చర్చించి ఈ ఎన్నికలలో బీసీ అభ్యర్థి శంకరాచారి గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని బీసీ సమాజానికి, మునుగోడు ప్రజలకు పిలుపునిచ్చారు. బీసీల ఓట్లు బీసీలకే పడితే అగ్రవర్ణాల డిపాజిట్ లు గల్లంతు కావడం తద్యం అని అన్నారు. మునుగోడు ప్రజలు బీఎస్పీ అభ్యర్థి శంకరాచారిని బలమైన మెజారిటీతో గెలిపించి బీసీల ఆత్మ గౌరవ బావుటా ఎగరేయలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీఎస్పీ రాష్ట్ర కమిటీ ఎక్షిగూటివ్ మెంబర్ దాసరి ఉష , రాష్ట్ర కమిటీ సభ్యులు జక్కని సంజయ్ కుమార్ , బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే ,నాయకులు డ్యాగల శ్రీనివాస్ , పల్లె ప్రశాంత్ , శివ ,యార రాకేష్ తదితరులు పాల్గొన్నారు..



## భారత్ జోడో యాత్రకు పిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలిన కాంగ్రెస్ సైనికులు!

నాంపల్లి అక్టోబర్ 31 వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం ముస్టిపల్లి క్లస్టర్ సమన్వయకర్తలు పిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మెన్ డా" వేణుధర్ రెడ్డి, మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర నాయకులు తిప్పర్తి రుక్మా రెడ్డి నాంపల్లి మండలం ముస్టిపల్లి క్లస్టర్ నుండి రేఖ్య తండా, దేవత్ పల్లి, ముస్టిపల్లి, పడిగిపల్లి, బండతిమ్మాపురం, రాజ్యతండా, సుంకుషాల, పులికుంట్లా గ్రామాల నుండి వందలాది మంది కాంగ్రెస్ పార్టీ సైనికులను భారత్ జోడో యాత్రాకు జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతరేక విధానాలను ఎండగట్టేందకు రాహూల్ గాంధీ తో మేము సైతం అంటూ పాదయాత్రాలో పాల్గొని రాహూల్ గాంధీ కి మద్దతు తెలుపడానికి బయలుదేరిన ముస్టిపల్లి క్లస్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. వారితో పాటు వివిధ గ్రామాల కోఆర్డినేటర్స్, మండల అధ్యక్షుడు ఊట్కురి వేమాన్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ నిషంత్ రెడ్డి, సర్పంచ్ శ్రీరాములు, సర్పంచ్ రవి నాయక్, ఎంపిటిసి జగన్, ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కోర్ర నాగరాజ్ నాయక్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు యేకుల అంబేద్కర్, సత్యనారయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి గెలుపు కోసం కొయ్యలగూడెం గ్రామంలో పాదయాత్ర

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 31 : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం 300 మంది కార్యకర్తలతో గ్రామంలో పాదయాత్ర నిర్వహించినట్లు బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కర్మికొండ అశోక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం గ్రామ ఇన్చార్జి కుసుమ సతీష్ బాబు కోయిలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ గుర్రం రమాశంకర్ ఇమ్మడి ఈశ్వర్ కొయ్యడ స్వామి గౌడ్ హరికృష్ణ గౌతమ్ హరి ప్రసాద్ కర్నాటి శివప్రసాద్ ఎర్రగుంట శ్రీకాంత్ పిష్క సంజీవ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం చేనేత పైన జిఎస్‌టి రద్దు చేయాలి: ఏల్ రమణ

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 31 : చేనేత పైన జి ఎస్ టి రద్దు చేయడం కోసం నిజాం కాలేజీ గ్రౌండ్ లో మీటింగ్ ఏర్పాటు చేసి బషీర్ బాగ్ నుండి జనరల్ పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఉత్తరాల ద్వారా మోడీ ప్రధాన మంత్రి కి లెటర్ లు వేయడం లో పాల్గొన్న ఎం ఎల్ సీ ఏల్ . రమణ మాట్లాడుతూ కేంద్రం గతం లో వున్న పథకాలు తొలగించడం తో ఇబ్బంది పడుతున్న విషయం లో పథకాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతు లకు రైతు బంధు తెలంగాణ లో చూసి కిసాన్ సమ్మాన్ నిధి ఇస్తున్నట్లు గానే నేతన్న కు చేయూత తెలంగాణ లో చూసి యదప్రకారం గా నేతన్న తమ వేతనం లో నుండి 8% జమ చేస్తే తెలంగాణ ప్రభుత్వం 16% జమ చేసేది ఇది చూసి కేంద్ర ప్రభుత్వం కూడా 16% ప్రతి నెల నెల జమ చేయాలని కేంద్రం నూలు సబ్సిడీ 15% నేరుగా నగదు కొనుగోలు పైన కూడా అమలు చేయాలి అని ఎమ్మెల్సీ లీఎమ్మెల్సఏల్ . రమణ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ కేంద్రం ప్రభుత్వం ని డిమాండ్ చేశారు బడా బాబులకు మేలు చేయడం కోసం రైతు లకు ఇటు చేనేత లకు అన్యాయం చేసే ప్రభుత్వం కు మునుగోడు బై ఎలక్షన్ ప్రజల తీర్పు చెంప పెట్టు కాబోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి రాపోలు ఆనంద భాస్కర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి సంగారెడ్డి మాజీ ఎం ల్ ఏ ప్రస్తుతం తెలంగాణ చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ గారు రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్, కర్నాటి శ్రీనివాస్ రాపోలు సుధాకర్ అఖిల భారత యువజన సంఘం అధ్యక్షులు గుండేటి శ్రీధర్ తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు




అవ్వారు భాస్కర్ గ్రేటర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి రాజు నేత చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చేనేత కార్మిక సంఘం ఏల్ బి నగర్ అధ్యక్షులు చెరుకు స్వామి పద్మశాలి కుల భాందవులు పెద్ద సంఖ్యలో హాజరై లక్ష ఉత్తరాల వ్రాయడం లో పాల్గొన్నారు



## ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులకు బయోమెట్రిక్ ఆధార్ అప్డేట్ ప్రారంభం: హాస్టల్ వార్డెన్ కృష్ణయ్య

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 31/10 : తెలకపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహంలోని 30 మంది విద్యార్థులకు సోమవారం బయోమెట్రిక్ ఆధార్ అప్డేట్ చేసినట్లు హాస్టల్ వార్డెన్ కృష్ణయ్య తెలిపారు బయోమెట్రిక్ ఆధార్ అప్డేట్ చేసుకోని విద్యార్థులకు ప్రతిరోజు హాజరు వేయడం జరగదని ప్రభుత్వం అందించే భోజనం, వసతి, దుస్తులు, పుస్తకాలు అందవని వారు తెలిపారు వసతి గృహంలోని ప్రతి విద్యార్థి బయోమెట్రిక్ ఆధార్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల ఆధార్ కేంద్రం నిర్వాహకులు గజ్జె బాలరాజు గౌడ్ వసతి గృహం విద్యార్థులు పాల్గొన్నారు

# అధిక ధరలకు పత్తిని కొంటామంటూ

### తూకంలో మోసాలతో పత్తి రైతులకు టోకరా రైతుల ఫిర్యాదుపై కేసు నమోదు: ఎస్ఐ వి ప్రదీప్‌కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 31/10 : తెలకపల్లి ప్రభుత్వం నిర్ణయించిన దరలకంటే అధిక ధరలకు పత్తిని కొనుగోలు చేస్తామంటూ తూకంలో మోసాలతో రైతులను దగా చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై వి ప్రదీప్ కుమార్ అందించిన వివరాల ప్రకారం బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన మల్లేష్ గత పదిహేను రోజులుగా తెలకపల్లి మండలంలోని గౌతమ్ పల్లి, గట్టురాయి పాకుల, గట్టునెల్లికుదురు తదితర గ్రామాలలో రైతుల దగ్గర పత్తిని కొనుగోలు చేశారు ప్రభుత్వం కంటే అధిక ధర ఇస్తానన్నడంతో రైతులు తమకు సంబంధించిన పత్తి పంటను మల్లేష్ కు అమ్మారు రైతులు పండించిన పంట తూకం కంటే తక్కువతూకం వస్తుండడంతో మల్లేష్ చేస్తున్న మోసాన్ని సోమవారం గ్రహించిన గౌతంపల్లి గ్రామ రైతులు తూకం కాంటాను పరిశీలించడంతో 30 కేజీల పత్తికి నాలుగు కేజీల చొప్పున మోసం జరగడంతో క్వింటల్ పత్తికి 10 కేజీల మోసం చేయడంతో మల్లేష్ ను రైతులు నిలదీయడంతో అసలు విషయం బయటపడిందని ఎస్ఐ తెలిపారు దీంతో రైతులు వెంటనే మల్లేష్ మోసం చేసిన విషయాన్ని తమకు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పత్తి విక్రయానికి ఉపయోగించిన బొలెరో వాహనాన్ని తూకం కాంటాను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వారు తెలిపారు రైతులు కాశన్న, సుల్తాన్ లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లేష్ పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి ప్రదీప్ కుమార్ తెలిపారు



## స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. ఒక నెల గరిష్ఠ స్థాయికి సూచీలు




ఇవాళ ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచి దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. ఒక శాతానికి పైగా లాభంతో సూచీలు ఒక నెల గరిష్ఠస్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో ఆది నుంచి భారీ లాభాల్లో పయనించి లాభాలు మూటగట్టుకున్నాయి. దాంతో వరుసగా మూడోవారం భారత మార్కెట్‌లు లాభాలతో ముగిసినట్లయ్యింది.గడిచిన వారాన్ని అమెరికా మార్కెట్లు లాభాలతో ముగించాయి. ఈరోజు ఏసియా పసిఫిక్ మార్కెట్లు కూడా లాభాలు గడించాయి. ఈ నేపథ్యంలో ఇవాల్టి ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే మన మార్కెట్లు లాభాల్లోకి దూసుకుపోయాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 786 పాయింట్ల భారీ లాభంతో (1.31 శాతం) 60,746 వద్ద, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 225 పాయింట్ల లాభంతో (1.27 శాతం) 18,012 వద్ద ముగిసింది.ఆటో మొబైల్స్, ఐటీ, టెక్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, హెల్త్ కేర్ తదితర సూచీలు లాభాలను ఆర్జించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ లో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, మారుతి కంపెనీల షేర్లు లాభపడ్డాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి

# భారీగా పుంజుకున్న రిలయన్స్.. టాప్-10లో తొమ్మిది సంస్థలకు ఇలా లబ్ధి!




గతవారం ట్రేడింగ్‌లో టాప్-10 స్క్రిప్ట్‌ల్లో హిందూస్థాన్ యూనీ లివర్ మినహా తొమ్మిది సంస్థలు రూ.90,318.74 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెంచుకున్నాయి. వీటిల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. గత వారం స్టాక్ మార్కెట్లలో బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 652.7 పాయింట్లు (1.10 శాతం) లాభంతో ముగిసింది. దీపావళి నాడు సోమవారం మార్కెట్లలో హిందూ సంవత్ సంవత్సరం 2079 ప్రారంభం సందర్భంగా గంట సేపు ట్రేడింగ్ జరిగింది. దీపావళి బలిప్రతిపాద సందర్భంగా బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు.రిలయన్స్‌తోపాటు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎస్బీఐ లాభపడ్డాయి. రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.36,566.82 కోట్లు పెరిగి రూ.17,08,932.42 కోట్లకు చేరుకుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.11,195.61 కోట్లు ఎక్కువై రూ.8,12,378.52 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,792.67 కోట్లు వృద్ధి చెంది రూ.4,54,404.76 కోట్ల వద్ద ముగిసింది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ. 8,879.98 కోట్లు పెరిగి రూ. 5,09,372.21 కోట్ల వద్ద స్థిర పడింది.టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,617.06 కోట్లు పెంచుకుని రూ.11,57,339.65 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్‌సీ ఎం-క్యాప్ రూ.8,214.27 కోట్లు పెరిగి రూ.4,36,240.27 కోట్ల వద్ద స్థిర పడింది. ఇన్ఫోసిస్ రూ. 5,259.92 కోట్లు పెంచుకోవడంతో దాని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,36,476.13 కోట్ల వద్ద నిలిచింది.ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.568.37 కోట్లు ఎక్కువై రూ.6,32,832.76 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 224.04 కోట్లు వృద్ధి చెంది రూ.4,28,677.66 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 30,509.44 కోట్లు పతనమై రూ.5,93,318.79 కోట్లకు చేరింది. టాప్-10 స్క్రిప్ట్‌ల్లో రిలయన్స్ లీడ్‌లో కొనసాగుతుండగా, తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్, ఎస్బీఐ, ఎయిర్‌టెల్, హెచ్డీఎఫ్సీ, ఐటీసీ నిలిచాయి.



# అంబానీ, అదానీ, ఇతర కుబేరుల పిల్లలు ఏం చేస్తున్నారో తెలుసా

వాళ్లంతా దిగ్గజ వ్యాపారుల ముద్దుబిడ్డలు. వారసత్వంగా పగ్గాలను అందుకున్నారు. తల్లిదండ్రుల నుంచి ఒంట బట్టించుకున్న మెలకువలతో.. తమ సంస్థలను లాభాల బాటలో నడిపిస్తున్నారు. కొందరు మాత్రం.. అంతటితోనే సరిపెట్టుకోవడం లేదు. అదే వ్యాపారంతో సర్దుకోవడం లేదు. సృజనాత్మకతను జోడించి.. తమ సామ్రాజ్యాన్ని విభిన్న రంగాలకు విస్తరిస్తున్నారు. 'రిస్క్.. రివార్డు' సూత్రాన్ని ఫాలో అవుతూ.. సంపద సృష్టికి కొత్త భాష్యం చెబుతున్నారు. బిలియన్ డాలర్ల పెట్టుబడులైనా సరే.. సునాయాసంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. సాహసోపేతమైన అడుగులతో కంపెనీ చరిత్రను తిరగరాస్తున్నారు. రిటైల్, డిజిటల్ సర్వీసెస్, పోర్టు మేనేజ్‌మెంట్, ఐటీ, సిమెంట్, పెయింట్స్, హెల్త్ కేర్.. ఇలా ఇప్పుడు ఏ రంగాన్ని చూసుకున్నా.. వారసుల హవానే కనిపిస్తున్నది. కార్పొరేట్ కారిడార్లలో.. 'ఆర్థిక శక్తి కేంద్రంగా భారత్ ఏం సాధించగలదో చెప్పడానికి, రాబోయే రోజుల్లో కార్పొరేట్ ప్రపంచాన్ని కళ్లకు కట్టడానికి.. వీరి గురించి మాట్లాడితే చాలు!' అనే మాట వినిపిస్తున్నది.వ్యాపార ప్రపంచం.. ఎప్పటికప్పుడు మార్పులకు లోనవుతూ ఉంటుంది. నిరంతర అనిశ్చితి, ఊహించని సవాళ్లు.. ఈ రంగంలో సర్వసాధారణం. ఇక్కడ మనుగడ సాగించాలంటే.. ఆయా సంస్థలు కూడా పరివర్తన చెందాల్సిందే! అవసరాలకు అనుగుణంగా తమను తాము మార్చుకోవాల్సిందే! గత 30 ఏండ్లుగా భారత వ్యాపార ప్రపంచం ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొన్నది. గొప్పగా వెలుగులీనే వ్యాపారసంస్థలు కూడా తమ 'కోర్ బిజినెస్'ను ఓసారి లోతుగా పరిశీలించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కొత్త మార్గాలను అన్వేషించక తప్పని పరిస్థితి నెలకొన్నది. అయితే.. ఇదేమంత సులువైన విషయం కాదు. ఇక్కడ ఎలాంటి పొరపాట్లూ చేయకూడదు. వేగంగా నిర్ణయాలు తీసుకోగలిగిన సామర్థ్యం, నిర్దిష్టత, కచ్చితత్వం కావాలి. 'ఎక్కడికైనా వెళ్లొచ్చు.. ఏదైనా చేయవచ్చు' అనే చొరవ ఉన్నప్పుడే.. సరైన ఫలితాలు వస్తాయి. ఇక్కడే వారసుల పాత్ర ముందుకు వస్తున్నది. అపరిమితమైన ఆత్మవిశ్వాసం, అభిలాష, అనేక విధాలుగా సాహసాన్ని ప్రదర్శించే స్వభావం పుష్కలంగా ఉన్న ఈ యువతరం.. చకచకా నిర్ణయాలు తీసుకుంటూ, అద్భుత ఫలితాలను రాబడుతున్నది. తమదైన నాయకత్వ ప్రతిభతో దూసుకుపోతున్నది. వ్యాపార ప్రపంచాన్ని అబ్బురపరుస్తున్నది. అలాంటి కొందరు నవతరం వారసుల గురించి ఈ కథనం..

### టీకాల యువరాజు అదార్ పూనావాలా

వయసు : 41 ఏండ్లు

హోదా : సీఈఓ, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా

విద్యార్హతలు : లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ యూనివర్సిటీ నుంచి బిజినెస్ స్టడీస్‌లో బీఏ (ఆనర్స్) డిగ్రీ.

సాధించిన విజయాలు : ప్రపంచ చిత్రపటంలో కొవిడ్-19 వ్యాక్సిన్ ప్రధాన తయారీదారుగా, సరఫరాదారుగా భారత్‌కు గుర్తింపు రావడంలో ప్రముఖ పాత్ర. సీరం సంస్థను బహుముఖంగా విస్తరించడంలో కీలక భూమిక. ప్రపంచస్థాయి సాంకేతికతను భారత దేశానికి రప్పించడంలోనూ, ప్రపంచంలోనే అత్యంత చౌకగా 171 దేశాలకు టీకాలను అందించడంలోనూ అపారమైన పేరు ప్రఖ్యాతులు.

అదార్ పూనావాలా.. ఈ పేరును కొత్తగా పరిచయం చేయాల్సిన పనిలేదు. ప్రపంచాన్ని గడగడలాడించిన కొవిడ్-19 వైరస్‌ను అదుపు చేయడానికి అవసరమైన టీకాను చౌకగా అందించి, ప్రపంచవ్యాప్తంగా మానవతావాదిగా పేరు తెచ్చుకున్నారు. 2011లో సీరం సంస్థ సీఈఓగా అదార్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచే.. దానిని ఇండియాలో ముందు వరుసలో నిలిచే బయోటెక్ కంపెనీగా మలిచారు. ఇమ్యునాలజికల్ డ్రగ్స్‌తోపాటు వ్యాక్సిన్లు తయారు చేస్తూ, అతి తక్కువ ధరకు టీకాలు అందించాలనే నిబద్ధతను కొనసాగించారు. ఆయన నాయకత్వంలోనే 'సీరం' సంస్థ ప్రపంచస్థాయి సాంకేతికతను భారత్‌కు రప్పించగలిగింది. అదే సమయంలో 171 దేశాలకు అత్యంత చౌకగా కొవిడ్-19 టీకాలను అందించగలిగింది.

లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ యూనివర్సిటీ నుంచి 2001లో బిజినెస్ స్టడీస్‌లో బీఏ (ఆనర్స్) పూర్తిచేసిన వెంటనే.. సీరం సంస్థలో చేరాడు పూనావాలా. వ్యాపారాన్ని అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించాలని ఆశించాడు.

"20 ఏండ్ల క్రితం నేను కంపెనీలో చేరినప్పుడు నాకు ఒకే కల ఉండేది. అది సంస్థను గ్లోబల్ బ్రాండ్‌గా మలచడం. తద్వారా భారత్‌కున్న అసాధారణమైన సామర్థ్యాన్ని చాటడం" అని చెబుతారు అదార్. "అంతర్జాతీయంగా మా ఉనికిని చాటుకోవడానికి, ఎగుమతులపై దృష్టి పెట్టి విస్తరించాం. ఇప్పుడు అమెరికా, కెనడా, యూకేలాంటి రెగ్యులేటెడ్ మార్కెట్లు ఉన్న దేశాలతో పాటు, అనేక అభివృద్ధి చెందిన దేశాలు కలిపి మొత్తం 171 దేశాల్లో ఉన్నాం. మా ముందుతరంతో పోలిస్తే మేము భిన్నంగా ఉన్నామని చెప్పేందుకు కారణం.. ఆవిష్కరణలకు అత్యంత ప్రాధాన్యమివ్వడమే!" అంటారాయన. అదార్ తండ్రి సైరస్ 1966లో ఈ కంపెనీని స్థాపించారు. మొత్తం ఉత్పత్తయ్యే డోసులను పరిగణనలోకి తీసుకుంటే, ప్రపంచంలోనే అతిపెద్ద టీకా తయారీదారుగా నేడు 'సీరం సంస్థ' ఖ్యాతి గడించింది. కొవిడ్-19 వ్యాక్సిన్ల తయారీ, సరఫరాలో భారత్‌ను అంతర్జాతీయ యవనికపై నిలపడంలో అదార్ తనదైన పాత్రను పోషించారు. వ్యాపారంలో కొత్తదనాన్ని ప్రవేశపెట్టాలని ఆయన ఫైనాన్స్ రంగంలోకీ ప్రవేశించారు. అసాధారణ పట్టుదల, తిరుగులేని నిబద్ధత, రాజీలేని తత్వంతో ప్రపంచ వ్యాక్సిన్ తయారీ ముఖచిత్రాన్ని పూనావాలా మార్చివేశారు. వ్యాపారానికి కొత్త నిర్వచనాన్ని అందించే.. 'ఛేంజ్ మేకర్'గా ప్రశంసలు అందుకుంటున్నారు. ఎకనామిక్ టైమ్స్, బిజినెస్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, 2021లో టైమ్స్ అత్యంత ప్రభావశీలుర అవార్డు, ఆసియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నుంచి బిజినెస్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వంటివి పూనావాలా దక్కించుకున్నారు.

### వ్యాపారానికి కొత్త రంగులు! పార్థ్ జిందాల్

వయసు : 32 ఏండ్లు

హోదా : ఎండీ, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్


విద్యార్హతలు : హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుంచి ఎంబీఏ

సాధించిన విజయాలు : 2017లో శివ సిమెంట్స్ స్వాధీనం, తమ గ్రూపు పెయింట్ వ్యాపారానికి సంబంధించిన వ్యూహరచన, సిమెంట్ వ్యాపారంలో జేఎస్‌డబ్ల్యూను అగ్రగామిగా నిలపడం.

32 ఏండ్ల ఈ వారసుడు, 22 బిలియన్ డాలర్ల జేఎస్ గ్రూప్ సిమెంట్, పెయింట్ వ్యాపారాన్ని పర్యవేక్షిస్తున్నారు. కంపెనీ మొత్తం టర్నోవర్ రూ.8,500 కోట్లలో.. సిమెంట్ రంగం వాటానే రూ. 6,500 కోట్లు. సిమెంట్ వ్యవస్థాపక సామర్థ్యం ఏడాదికి 17 మిలియన్ టన్నులు. తండ్రి వ్యాపారంలోకి అడుగుపెట్టి మూడేళ్లు తిరక్కుండానే.. 'శివ సిమెంట్'ను కొనుగోలు చేశారు. "జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ అనేది దక్షిణాదిన, పశ్చిమాన మెరుగైన స్థానంలో ఉంది. శివ సిమెంట్ కొనుగోలుతో తూర్పు ప్రాంతంతోపాటు, ఉత్తరాదిన కూడా కంపెనీ పరిస్థితి మెరుగుపడుతుంది" అని చెబుతారు పార్థ్ జిందాల్.

హార్వర్డ్‌లో చదువుతున్న సమయంలోనే పార్థ్‌కు పెయింట్ల గురించిన ఆలోచనలు వచ్చాయి. అప్పటికే జేఎస్‌డబ్ల్యూ గ్రూప్.. స్టీల్, సిమెంట్ రంగాలలో ఉంది. చదువు పూర్తయ్యే సమయానికే పార్థ్ వ్యాపార వ్యూహం సిద్ధమైపోయింది. 2019లో పెయింట్ల వ్యాపారం ప్రారంభమైంది.

# అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేస్తున్నారా.. అయితే ఇలా బయటపడండి




'అప్పు-డే తెల్లారిందా' ఈ మాటతోనే చాలామంది మధ్యతరగతి జీవుల రోజు మొదలవుతుంది. 'అప్పు చేసి పప్పు కూడు తినరా ఓ నరుడా!' గీతాన్ని ఒంటబట్టించుకున్న వారికి రుణపాశమంటే భయం ఉండదు. అవసరానికి అప్పు చేయడం తప్పు కాదనీ, తద్వారా తక్షణ ముప్పు తప్పించుకోవచ్చని బలంగా విశ్వసిస్తుంటారు. కానీ, పరపతికి మించిన రుణగ్రహణం జీవితానికి గ్రహణం వంటిది. ఆ పీడ వీడాలంటే ఏండ్లు పట్టొచ్చు, కొన్నిసార్లు జీవితం పూర్తయ్యేనాటికి కూడా రుణగ్రస్తుడిగానే మిగిలిపోవచ్చు. చిన్న చిన్న తప్పులు సరిదిద్దుకుంటే ఈ అప్పుల ముప్పు నుంచి తేలిగ్గా బయటపడొచ్చు.'అప్పిచ్చువాడు..' ఉన్న ఊళ్లోనే మకాం ఉండాలని సుమతీ శతకకారుడి తీర్మానం. పెద్దల మాటలను, మన అవసరాలను దృష్టిలో ఉంచుకుంటే అప్పు చేయడం తప్పు కాదు. కానీ, తీర్చే మార్గం ఏమిటో స్పష్టంగా తెలిసి ఉండాలి. నెలాఖరులో వేతన జీవుల వెతలు అన్నీ ఇన్నీ కావు. అవసరానికి అప్పు ఎవరు ఇస్తారా అని జల్లెడ పడుతుంటారు. ఆర్థిక విధానాలు ఎంత కచ్చితంగా పాటించినప్పటికీ, అనుకోకుండా వచ్చే ఆరోగ్య సమస్యలు అప్పులపాలు చేస్తుంటాయి. ఆరోగ్యబీమా తీసుకుంటే.. అలాంటి ఇబ్బందులు తలెత్తినప్పటికీ అప్పు కోసం వెంపర్లాడాల్సిన దుస్థితి ఏర్పడదు.

కష్టాలు కొని తెచ్చుకోవద్దు

సర్వసాధారణంగా సరైన ఆర్థిక విధానాలు పాటించని వ్యక్తులే ఎక్కువగా అప్పులపై ఆధారపడాల్సి వస్తుంటుంది. అయితే, అప్పు చేయడం మినహా మరోమార్గం లేదన్నప్పుడు బ్యాంకులో రుణం తీసుకోవడం శ్రేయస్కరం. బ్యాంకులు రుణగ్రహీత ఆదాయ, వ్యయాలు పరిశీలించి, సిబిల్ స్కోర్‌ను అనుసరించి రుణ పరిమితిని నిర్ణయిస్తాయి. అంటే, 'ఇంత మొత్తం అప్పు రుణగ్రహీత కట్టగలడు' అని పరోక్షంగా ధ్రువీకరించటం అన్నమాట. బ్యాంకు నిర్దేశించిన మొత్తం రుణం పొందడం భారంగా పరిణమించదు. అయితే, రెండుమూడు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవడం, ఇన్‌స్టంట్ లోన్ యాప్స్ ద్వారా అప్పులు తీసుకోవడం మొదలుపెడితే కష్టాలు కొని తెచ్చుకున్నట్టే! బ్యాంక్ రుణంతోపాటు ప్రైవేట్ వ్యక్తుల దగ్గరా ఎక్కువ వడ్డీకి అప్పు చేసే స్థాయికి చేరుకోవడం అంటే సదరు వ్యక్తి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడని అంచనాకు రావచ్చు. బ్యాంకు లోన్ అందరికీ రాకపోవచ్చు. అలాంటివారు ప్రైవేట్ వ్యక్తులపై ఆధారపడాల్సి వస్తుంది. అయినవారి మధ్యే ఆర్థికాంశాలు చిచ్చుపెడుతున్న ఈ రోజుల్లో.. బయటివ్యక్తి దగ్గర రుణాలు తీసుకోవడం అంత శ్రేయస్కరం కాదని గమనించాలి.

అప్పు తీర్చడానికి అప్పు..

కొందరు తమ పలుకుబడితో రుణాలు రొటేషన్ చేస్తుంటారు. 'హమ్మయ్య! ఈ పూటకు గండం గడిచింది' అనుకుంటారు. కానీ, అప్పు తీర్చడానికి అప్పు చేయాల్సి వస్తుందంటే ఆ వ్యక్తి రెడ్ జోన్‌లో ఉన్నాడని గ్రహించాలి. చిన్నచిన్న అప్పులు తీర్చడానికి పెద్ద అప్పు చేస్తుంటారు. వడ్డీ సహా అది రెండింతలు అయ్యాక.. దాన్ని తీర్చడానికి మరో భారీ రుణం చేస్తారు. ఇలా ఎన్ని రోజులు? రుణచక్రంలో ఇరుక్కుంటే ఓ పట్టాన బయటపడలేం. ఆనందాల కోసం, లగ్జరీల కోసం అప్పు చేయడం అర్థశాస్త్ర రీత్యా పెద్ద నేరం. అలాంటి నేరానికి పాల్పడితే.. జీవితాన్ని చేజేతులా అగాధంలోకి నెట్టుకున్నట్లే. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు.. ఎదురింటి వాళ్లకు ఉంది కదా అని 72 అంగుళాల టీవీ కోసమో, అబ్బాయికి కొత్త బైక్ కొనివ్వాలనో, అమ్మాయికి డైమెండ్ నెక్లెస్ గిఫ్ట్‌గా ఇవ్వాలనో, నలుగురిలో దర్జాగా కనిపించాలనో రుణాలు తీసుకుంటే.. వాటిని తీర్చలేక రోడ్డున పడే రోజు రావచ్చు. రుణదాతల ఒత్తిడి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపొచ్చు. అంతవరకూ రావొద్దంటే ఉన్నదాంట్లో సర్దుకుపోవాలి. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి. ఆస్తులు అమ్మయినా సరే అప్పు తీర్చేయాలి. 'అప్పు లేని వాడె అధిక సంపన్నుడు' అన్న వేమన వాక్యాన్ని మించిన ఆర్థిక సూత్రం మరొకటి లేదు.

### ఇలా తీర్చేద్దాం..

ఎక్కువ అప్పులు ఉన్నప్పుడు స్థిరాస్తిని విక్రయించి గానీ, బంగారం అమ్మి గానీ వాటిని తీర్చేయాలి. భూమి ధర రెట్టింపు కావడానికి ఐదారేండ్లు పడుతుంది. పదేండ్లు దాటినా బంగారం ధర రెండింతలు కాదు. అదే సమయంలో వడ్డీతో లెక్కిస్తే మూడేండ్లలో అప్పు రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో స్థిరాస్తి, బంగారం అమ్మి అప్పు తీర్చడం మంచిపద్ధతి.

ఆస్తులు అమ్ముకుంటే పరువు పోతుందని వెనుకడుగు వేస్తే.. నాలుగేండ్ల తర్వాత అదే ఆస్తి అమ్మినా రుణాలు పూర్తిగా తీరుతాయన్న గ్యారెంటీ ఉండదు.

ఇంటి రుణంపై టాప్‌అప్ లోన్ తీసుకుని అప్పులు తీర్చేయొచ్చు. రూ.లక్షకు రమారమి రూ.వెయ్యి వరకు ఈఎమ్ఐ ఉంటుంది కాబట్టి, పెద్దగా భారం అనిపించదు.

రుణాలన్నీ జాబితాగా రాసుకొని.. అధిక వడ్డీ ఉన్నవి మొదట తీర్చాలి. రుణదాతలతో మీ పరిస్థితి వివరించి.. వాయిదాల పద్ధతిలో అప్పు చెల్లించే ప్రయత్నం చేయాలి.

అన్నిటికీ మించి అప్పుల ఒత్తిళ్లు ఆరోగ్యంపై పడకుండా ధైర్యంగా ఉండాలి. అప్పు ఎగ్గొట్టే ప్రయత్నం మాత్రం అస్సలు చేయకూడదు.

అదనపు రాబడి మార్గాలపై దృష్టి సారించడం చాలా అవసరం. అది సాధ్యం కానప్పుడు ఖర్చుల నియంత్రణ తప్పనిసరి.

# బ్యాంకు ఖాతాదారులకు అలర్ట్.. ఏటీఎంల్లో ఈ ట్రాన్సాక్షన్స్‌పై చార్జీల మోతే!



ఇప్పుడంతా డిజిటల్ పేమెంట్స్ యుగం.. అయినా కొంత మంది బ్యాంకు ఖాతాదారులు ఇప్పటికీ ఏటీఎం ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఏటీఎం సేవలు ఉపయోగించుకుంటున్నందుకు ప్రతి ఖాతాదారులు తమ బ్యాంకుకు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఏటీఎం సేవలు అందిస్తున్న బ్యాంకులు కూడా ఆయా సేవలపై చార్జీలు పెంచేశాయి. దాదాపు అన్ని బ్యాంకుల సొంత ఏటీఎంల్లో ఐదు ట్రాన్సాక్షన్స్ ఫ్రీ. నిర్దిష్ట సంఖ్య దాటిన లావాదేవీలపై బ్యాంకులకు సర్వీస్ చార్జీలు పే చేయాల్సి ఉంటుంది. ఆయా ఖాతాలను బట్టి ఏటీఎం చార్జీలు ఖరారవుతాయి. ఏయే బ్యాంకులు తమ ఏటీఎంలపై చార్జీలు పెంచాయో ఓ లుక్కేద్దాం..భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ప్రతి రీజియన్ పరిధిలో ఒక నెలలో ఐదు ఉచిత విత్‌డ్రాయల్స్ ఫెసిలిటీ కల్పిస్తున్నది. ముంబై, న్యూఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల పరిధిలో ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో ప్రతి నెలా మూడు ట్రాన్సాక్షన్స్ ఫ్రీగా చేసుకోవచ్చు. ఒక నెలలో సొంత ఏటీఎంల్లో ఐదు కంటే ఎక్కువ లావాదేవీలు జరిగినా, ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో మూడు కంటే ఎక్కువ ట్రాన్సాక్షన్స్ జరిపినా ఫీజు వసూలు చేస్తుంది ఎస్బీఐ. సొంత ఏటీఎంల్లో ఐదు లావాదేవీలు దాటాక ప్రతి ట్రాన్సాక్షన్‌పై రూ.10, ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో పరిమితి తర్వాత జరిపే ప్రతి విత్ డ్రాయల్‌పైనా రూ.20 వసూలు చేస్తుంది. సొంత ఏటీఎంల్లో నాన్ ఫైనాన్సియల్ లావాదేవీపై రూ.5, ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో ఆర్థికేతర ట్రాన్సాక్షన్‌పై రూ.8 వసూలు చేస్తుంది.

ఇలా హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్ ఏటీఎం ఫీజులు

హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ప్రతి నెలా తన సొంత ఏటీఎంలో ఐదు లావాదేవీలు ఫ్రీగా అందిస్తుంది. మెట్రో సిటీలలో ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో మూడు, నాన్ మెట్రో సిటీల్లోని ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో ఐదు లావాదేవీలు ఉచితంగా పొందొచ్చు. ఈ పరిధి దాటిన ప్రతి ట్రాన్సాక్షన్‌పై రూ.21తోపాటు అనుబంధ చార్జీలు, నాన్ ఫైనాన్సియల్ ట్రాన్సాక్షన్ మీద రూ.8.50 చెల్లించాలి.

ఐసీఐసీఐ బ్యాంకులో ఈ ఐదు ట్రాన్సాక్షన్స్ ఫ్రీ

ఐసీఐసీఐ బ్యాంకు సైతం దేశంలోని ఆరు మెట్రోపాలిటన్ సిటీల పరిధిలో సొంత ఏటీఎంల్లో ఐదు, ఇతర బ్యాంకు ఏటీఎంల్లో మూడు లావాదేవీలు ఉచితంగా అందిస్తుంది. పరిమితి దాటి జరిపే ప్రతి ఆర్థిక లావాదేవీపై రూ.20, నాన్ ఫైనాన్సియల్ ట్రాన్సాక్షన్ మీద రూ.8.50 వసూలు చేస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్ ఏటీఎంలు, నాన్-ఐసీఐసీఐ బ్యాంక్ ఏటీఎంల్లో సేవలకు ఈ రూల్ వర్తిస్తుంది.

యాక్సిస్ బ్యాంకు ఏటీఎంల్లో లావాదేవీలు ఇలా

యాక్సిస్ బ్యాంక్ సొంత ఏటీఎంల్లో మెట్రో సిటీల పరిధిలో ఐదు ఉచితంగా, ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో మూడు లావాదేవీలు ఫ్రీగా చేసుకోవచ్చు. ఈ పరిమితి దాటిన ప్రతి నగదు విత్ డ్రాయల్‌పై రూ.21, నాన్ ఫైనాన్సియల్ ట్రాన్సాక్షన్‌పైన రూ.10 వసూలు చేస్తుంది.

పీఎన్బీలో ఏటీఎం ఫీజులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) కూడా మెట్రో పాలిటన్ సిటీల పరిధిలో సొంత ఏటీఎంల్లో ఐదు, ఇతర బ్యాంకుల ఏటీఎంల్లో మూడు లావాదేవీల వరకు ఫ్రీ. అంతకు మించి జరిపే ప్రతి లావాదేవీపై రూ.10, ఇతర బ్యాంకుల్లో పరిధి దాటిన ఆర్థిక లావాదేవీలపై రూ. 20, నాన్ - ఫైనాన్సియల్ ట్రాన్సాక్షన్ మీద రూ. 9 వడ్డిస్తుంది.

# చిన్న కార్లకు గిరాకి తక్కువ.. మారుతి సుజుకీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ



దేశవ్యాప్తంగా చిన్న కార్లకు ఆదరణ క్రమంగా తగ్గుతున్నది. కొనుగోలుదారుల అభిరుచులు క్రమంగా మారిపోతున్నాయి. సౌకర్యవంతంగా ఉండే మోడళ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతుండటంతో హ్యాచ్‌బ్యాక్ మోడళ్ల విక్రయాలు గడిచిన మూడేండ్లుగా తగ్గుతూ వస్తున్నాయి. 2018 నుంచి దేశవ్యాప్తంగా చిన్న కార్ల విక్రయాలు ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయని దేశీయ కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. వచ్చే ఏడాది మరింత పడిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు.కరోనాతో గత మూడేండ్లుగా ప్యాసింజర్ వాహన విక్రయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, 2018లో 22 లక్షల యూనిట్లు అమ్ముడవగా..ఈ సారి మాత్రం దీనికంటే అధికంగా నమోదయ్యే అవకాశాలున్నాయన్నారు. ఇతర సెగ్మెంట్‌లు టాప్ గేర్‌లో దూసుకుపోతుంటే..చిన్న కార్ల సెగ్మెంట్ మాత్రం ఎక్కడ వేసిన గొంగడి లాగా అక్కడే ఉంటున్నదని ఆర్థిక ఫలితాలు విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చెప్పారు. ప్రస్తుతం పండుగ సీజన్ ఉండటంతో రెండో త్రైమాసికంలో చిన్న కార్ల విక్రయాలు ఓ మోస్తారుగా ఉన్నాయన్నారు.

వచ్చే ఏడాది సింగిల్ డిజిటే..

వచ్చే ఏడాది దేశీయ ఆటోమొబైల్ రంగం సింగిల్ డిజిట్‌కు పరిమితం కానున్నదని ఆయన ఆక్షేపించారు. ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో దూసుకుపోతుండటంతో వచ్చే ఏడాది 8 శాతం మాత్రమే వృద్ధిని సాధించనున్నదన్న ఆయన.. గడిచిన మూడేండ్ల కాలంలో విక్రయాలు 26 శాతం పడిపోయాయన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038